RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake Printing of Daily News Papers



హైదరాబాద్ | 09 సెప్టెంబర్ 2025 మంగళవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:84

## రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దుతాం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



రాబోయే పదేళ్లలో హైదరాబాద్‌ను అద్భుతమైన నగరంగా తీర్చిదిద్దడమే కాకుండా లక్షలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మహానగరాన్ని అభివృద్ధి చేయడంలో ప్రతి ఒక్కరూ అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. మూసీ నది పునరుజ్జీవ ప్రాజెక్టు నిర్వాసితులు అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు.

గోదావరి తాగునీటి సరఫరా పథకం (ఫేజ్ II & III), ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాలను నింపడం ద్వారా మూసీ నది పునరుజ్జీవం పథకానికి గండిపేట వద్ద ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు.

దాదాపు 7,360 కోట్ల వ్యయంతో రెండేళ్లలో పూర్తి చేయాలన్న లక్ష్యంతో చేపట్టే ఈ ప్రాజెక్టు కోసం గోదావరి నది నుంచి 20 టీఎంసీ నీటిని తరలించడం ప్రధానం కాగా, అందులో జంట నగరాల తాగునీటి అవసరాల కోసం 17.50 టీఎంసీల నీటిని ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను నింపడం, మరో 2.50 టీఎంసీల జలాలను మూసీ నది పునరుజ్జీవనానికి కేటాయించడానికి ఉద్దేశించిన ప్రాజెక్టు ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. "గోదావరి జలాలను తరలించే ఈ గొప్ప కార్యక్రమం ద్వారా జంట నగరాల తాగునీటి సమస్యను పరిష్కరించడమే కాకుండా మూసీ కాలుష్యాన్ని నివారించి నల్గొండ జిల్లా ప్రజలకు విముక్తి కల్పిస్తాం. నగరానికి ప్రతి ఏటా 3 శాతం ప్రజలు వలసలు పెరుగుతున్నాయి. నగరం కోటిన్నర జనాభాకు పెరుగుతున్న తరుణంలో అందుకు తగ్గట్టుగా భవిష్యత్తు ప్రణాళికలు అవసరం. పెరుగుతున్న నగర అవసరాల మేరకు కృష్ణా జలాలు కూడా సరిపోవని అనుకున్నప్పుడు గోదావరి జలాలను తరలించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత పదేళ్లలో హైదరాబాద్ నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతాం. హైదరాబాద్ ఫ్యాక్టరీల కాలుష్యం మూసీలో కలవకుండా నియంత్రిస్తాం.

హైదరాబాద్ నగరానికి గోదావరి జలాలను తరలించాలన్న ప్రాజెక్టుకు మూలం శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తున్నాం. గోదావరిపై 2008 లో తుమ్మిడిహెట్టి వద్ద దివంగత వైఎస్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతిని ప్రారంభించారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు విషయంలో త్వరలోనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి గారితో చర్చలు జరుపుతాం. తుమ్మిడిహెట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో ప్రాజెక్టు చేపట్టాలని ప్రతిపాదిస్తే, మహారాష్ట్ర ప్రభుత్వం 142 మీటర్ల ఎత్తు వరకు అభ్యంతరం చెప్పడం లేదు. మహారాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి మధ్యంతరంగా148, 150 మీటర్ల వరకైనా



కృష్ణా, గోదావరి నదుల నుంచి చుక్క నీరు కూడా హైదరాబాద్ నగరానికి తరలించలేదు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మళ్లీ గోదావరి నీటిని తరలించి కేవలం హైదరాబాద్ ప్రజలకు తాగునీరే కాకుండా కాలుష్యం నుంచి మూసీ నదిని ప్రక్షాళన చేసే కార్యక్రమం చేపట్టాం.

మురికికూపంగా మారి విషం చిమ్ముతున్న మూసీ జలాల వల్ల ఎల్బీనగర్, ఇబ్రహీంపట్నం, భువనగిరి, ఆలేరు ప్రాంతాల్లో నీరు తాగితే పశువులే కాదు, మనుషులు ప్రాణాలు పోతున్నాయి. పుట్టబోయే బిడ్డలు సైతం అంగవైకల్యంతో పుడుతున్నారు. గుజరాత్ రాష్ట్రంలో సబర్మతీ, ఉత్తర ప్రదేశ్‌లో గంగా, ఢిల్లీలో యమునా నదుల ప్రక్షాళన చేసుకున్నప్పుడు 4 కోట్ల తెలంగాణ ప్రజలకు సంబంధించిన మూసీ నది ప్రక్షాళన ఎందుకు జరగొద్దు. ఆ జిల్లా ప్రజలతో కలిసి నడిచినప్పుడు ఎలాగైనా సరే మూసీని పునరుజ్జీవింపజేయాలని ప్రజలు కోరినప్పుడు ఆరోజు మాటిచ్చా. మూసీని ప్రక్షాళన చేస్తాం. ఒప్పించి ప్రాజెక్టును పూర్తి చేసి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో లక్షన్నర, రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తాం. గతంలో సంకల్పించినట్టుగా ప్రాజెక్టును పూర్తి చేసి చేవెళ్ల, వికారాబాద్, తాండూరు, పరిగి వరకు వ్యవసాయానికి గోదావరి జలాలను తరలించడం ద్వారా ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకుంటాం.

ఈ ప్రాజెక్టు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నాం. బుద్వేల్ ప్రాంతాన్ని ఒక అద్భుతమైన హబ్‌గా అభివృద్ధి చేస్తాం. గేవ్ వే ఆఫ్ హైదరాబాద్ ప్రాజెక్టు కోసం ప్రణాళికలు సిద్ధం చేశాం. ప్రభుత్వం తలపెట్టిన ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో కలిసిరండి.." అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, పొన్నం ప్రభాకర్ గారు, గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, స్థానిక శాసనసభ్యుడు ప్రకాశ్ గౌడ్ గారితో పాటు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రాంత ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్ ,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమావేశంలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్ , విప్ ఆది శ్రీనివాస్,టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, డీసీసీ అధ్యక్షులు, టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ లు, అనుబంధ సంఘాల ఛైర్మన్ లు, కార్పొరేషన్ చైర్మన్ లు, జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ టీ పిసిసి కమిటి చైర్మన్ డాక్టర్ వినయ్, కో ఆర్డినేటర్లు, జిల్లా కమిటీ కోసం వేసిన పరిశీలకులు, అధికార ప్రతినిధులు, జై బాపు జై భీమ్, జై సంవిధాన్ కమిటీ సభ్యులు తదితరులు**




తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత కార్యవర్గ సమావేశం...

**మహేష్ కుమార్ గౌడ్, టీపీసీసీ అధ్యక్షులు... మాట్లాడుతూ**

కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాల వారు బీసీ రిజర్వేషన్లు కట్టుబడి ఉన్నారు

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మీ అందరిపై ఉంది

దేశం ఆశ్చర్యపోయేలా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు

దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ

ఉచిత బస్సు మొదలుకొని సన్నబియ్యం వరకు చరిత్రాత్మక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయి

రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కుల సర్వే పారదర్శకంగా నిర్వహించాం

కామారెడ్డి లో లక్ష మందితో బహిరంగ సభ

వోట్ చోరీ పై రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారు

పదవే పరమావధిగా భావించే మోదీ, అమిత్ షా ఓట్ చోరీ చేస్తారు

మహారాష్ట్రలో ఎన్నికలో వోట్ చోరీ జరిగింది

అనైతిక చర్యలను రాహుల్ గాంధీ సహించరు

వోట్ చోరీ వల్లే మోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారు

ఏడాదికి రెండు కోట్లు ఉద్యోగాలు ఇస్తామన్న బీజేపీ..12 ఏళ్లలో 24 కోట్ల ఉద్యోగాలు ఇచ్చిందా?

ఉద్యోగాల కల్పన దేవుడెరుగు ఉన్న ఉద్యోగాలు పికే పరిస్థితి

బీజేపీ వాళ్లకు ఎన్నికలు వస్తె దేవుడు గుర్తొస్తారు

కిషన్ రెడ్డి, బండి సంజయ్ దేవుళ్ళ పేరు చెప్పి గెలిచారు

దేవుళ్ళకు , బీజేపీ పార్టీకి ఏం సంబంధం

2029 లో మోడీకి పరాభవం తప్పదు..రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యం

వచ్చే ఎన్నికల నాటికి బిఆర్ఎస్ ఖేల్ ఖతం

కవిత స్టేట్ మెంట్ తో కేసిఆర్ కుటుంబం దోపిడీ బట్ట బయలు అయ్యింది

కేసిఆర్ కుటుంబం దొంగల ముఠా

దొంగల ముఠా అవినీతి బాగోతం బట్ట బయలు అయ్యింది

కార్లలో డీజిల్ పోసుకోలేని కేసిఆర్ కుటుంబం.. అవినీతి సొమ్ముతో వందల కోట్లకు పడగలెతింది

సిఎం రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావడం ఖాయం

ప్రభుత్వానికి - ప్రజల మధ్య వారధిగా పనిచేస్తున్నా

మీనాక్షి గాంధీ నిజాయితీకి నిలువెత్తు రూపం

**ఏఐసిసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ**

టీపిసిసి అధ్యక్షునిగా విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న మహేష్ కుమార్ గౌడ్ కి అభినందనలు

నేను ఇన్చార్జి గా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి రెండు నెలలకోసారి సమావేశం నిర్వహించడం శుభ పరిణామం

వచ్చే విస్తృత స్థాయి సమావేశాలు జిల్లాలో నిర్వహించేలా ప్లాన్ చేస్తాం

ప్రతి కమిటీలో సోషల్ జస్టిస్ కి అనుగుణంగా ఎంపిక

కాంగ్రెస్ పార్టీలో 70 నుంచి 80 శాతం పాత వారికి పదవులు ఇచ్చాం. మిగిలిన 20 శాతం కొత్త వారికి అవకాశం కల్పించాం

తెలంగాణ మోడల్ ను దేశ వ్యాప్తంగా అమలు చేసేందుకు కష్టతరమైన సరే కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంది

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక ఎన్నికలకు వెళ్లాలని పార్టీ యోచిస్తోంది

రేవంత్ ఓసీ అయినప్పటికీ, బలహీన వర్గాలకు చెందిన మహేష్ గౌడ్ తో కలిసి సమన్వయంతో పనిచేస్తూ ముందుకు వెళుతున్నారు

90 శాతం ప్రజలకి ప్రభుత్వ పథకాల లబ్ధి జరుగుతోంది

వచ్చే నెల నుంచి జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలపై పూర్తిగా దృష్టి సారిస్తాం

డీసీసీ కమిటీలు వచ్చే వారంలో పూర్తవుతాయి

గ్రామ స్థాయిలో ఓట్ చోరీ పై అవగాహన కల్పించేందుకు కృషి

గ్రామ అధ్యక్షులు ఎంపిక మూడు నెలల్లో పూర్తి చేస్తాం

కామారెడ్డి డిక్లరేషన్ కి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది

15 న జరిగే కామారెడ్డి సభను విజయవంతం చేయాలి

ఎస్సీ, ఎస్టీ లీడర్ షిప్ ప్రోగ్రామ్స్ విజయవంతంగా సాగాయి

## కాంగ్రెస్ పార్టీ వీడిన నేతలకు తిరిగి పార్టీలోకి ఆహ్వానం.

టీపీసీసీ విస్తృతస్థాయి సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రతిపాదన..

పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేసి అనేక కారణాలతో పార్టీ వీడి వేరే పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం పలికింది. ఈ రోజు గాంధీ భవన్.లో పీసీసీ అధ్యక్షులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చేసిన ప్రతిపాదనను టీపీసీసీ కార్యవర్గ సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

## ఒలంపిక్స్ లక్ష్యంగా సాధన చేయాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించిన తొలి మహిళగా రికార్డు సృష్టించిన చికిత తానిపర్తి వచ్చే ఒలింపిక్స్‌లో పోటీ పడేలా ప్రభుత్వ తరఫున పూర్తిస్థాయిలో శిక్షణ అందించేందుకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

కెనడాలో జరిగిన ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణ పతకం సాధించి వరల్డ్ చాంపియన్‌గా నిలిచిన పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన చికిత ముఖ్యమంత్రి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రపంచ యూత్ చాంపియన్‌షిప్‌తో పాటు చైనాలోని షాంగైలో జరిగిన సీనియర్ వరల్డ్ కప్ జట్టు రజత పతకం సాధించిన చికితను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అభినందించారు.



## టీపీసీసీ చీఫ్ కి అలయ్ బలయ్ ఆహ్వానం

ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ని హర్యానా మాజీ గవర్నర్, మాజీ ఎంపీ బండారు దత్తాత్రేయ మర్యాదపూర్వకంగా కలిసి తన ఆత్మకథ "ప్రజలే నా ఆత్మకథ" పుస్తకాన్ని బహుకరించారు.

ఈ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో అక్టోబర్ 3 వ తేదీన ప్రతి ఏటా అంగరంగ వైభవంగా నిర్వహించే "ఆలయ్ బలయ్" కార్యక్రమానికి టీపీసీసీ చీఫ్‌ను దత్తాత్రేయ గారు ఆహ్వానించారు.

ప్రజాబలం

09 సెప్టెంబర్ 2025 మంగళవారం

# ప్రజా రవాణా వ్యవస్థను రక్షించుకుందాం

దేశంలో డీజిల్ ధరలు పెరగడం, పాత బస్‌లనే నడపడం వల్ల మెయింటనెన్స్ ఖర్చులు పెరగడం, కొత్త బస్‌ల కొనుగోలు చేయకపోవడం, కొత్త బస్‌లతో ఆగ్యుమెంటేషన్ చేయకపోవడం, ప్రయివేటు బస్ రవాణా కూడా పెరగడం అనేవి ఆర్టీసిల ఆర్థిక పరిస్థితి దిగజారడానికి కారణం అని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 'నిటి ఆయోగ్' విడుదల చేసిన 'అన్‌లాకింగ్ 200 బిలియన్ డాలర్స్ అపార్చ్యునిటీ – ఎలక్ట్రిక్ వెహికిల్స్ ఇన్ ఇండియా' అనే నివేదికలో తెలియజేసింది. ఆర్టీసి విస్తరణను అడ్డుకుంటున్నది పాలకులే. 1989 నుండి ఆర్టీసి విస్తరణను అడ్డుకున్నది కేంద్ర ప్లానింగ్ కమీషన్‌యే. అలాగే ఆర్టీసి యాక్ట్ ప్రకారం ఆర్టీసీలకు ఇవ్వాల్సిన 1:2 పద్ధతిన మూల ధన పెట్టుబడిని ఇవ్వడం నిలిపివేశాయి. ప్రయివేటు ఆపరేటర్స్ ముందుకు రాని చోట మాత్రమే ఆర్టీసిలకు పర్మిట్స్ ఇవ్వాలని ఎం.వి. యాక్ట్ %–% 1988లో సవరణ చేసి ప్రయివేటు పోటీని పెంచింది కేంద్ర పాలకులే. ఎం.వి. యాక్ట్ సవరణ బిల్లు – 2019ని ముందుకు తెచ్చి అగ్రిగేటర్ సంస్థలకుఅవకాశం కల్పించారు. పర్మిట్ల విధానంలో మార్పులు చేశారు. టూరిస్ట్ పర్మిట్‌ల పేరుతో ఆర్టీసిలకు పోటీగా స్టేజి కారియర్స్‌గా నడుపుకొనే అవకాశం కల్పించారు. అంతర్జాతీ యంగా ముడి చమురు ధరలు తగ్గినా, భారతదేశంలో డీజిల్ ధరలు తగ్గించని ఫలితంగా ప్రజా రవాణా సంస్థలు తీవ్ర ఆర్థిక భారం మోస్తున్నాయి. ఆర్టీసీల నిర్వ హణ వల్ల ఆదాయా నికి, ఖర్చుకు మధ్య వస్తున్న తేడాని రీ–ఎంబర్స్ చేయ డం లేదు. ఇవన్నీ గమనించినప్పుడు ఆర్టీసిలు నేడు ఎదుర్కొం టున్న ఆర్థిక సంక్షోభానికి ప్రభుత్వ విధానాలే కారణమని అర్థమవుతున్నది. ఆ విషయాన్ని దాచి పెట్టి ఆర్టీసి పరిస్థితిని అడ్డం పెట్టుకుని, విద్యుత్ బస్‌ల పేరుతో ఆర్టీసిలను నిర్వీర్యం చేసి ప్రయివేటు కార్పొరేట్లకు కట్టబెడుతుండటం సరైందికాదు. విద్యుత్ బస్‌ల విధాన ప్రకటన 2015లో పాలకులు ముందుకు తెచ్చారు. 2019లో "ఫాస్టర్ అడాప్షన్ అండ్ మాన్యుఫాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ అండ్ హైబ్రిడ్ వెహికిల్" ఫేమ్–1 తీసుకొచ్చారు. కొన్ని పట్టణాల్లో మాత్రమే అమలు చేశారు. ఆ పథకంలో భాగంగా వచ్చినవే మనదగ్గర 2019 నుండి ఎయిర్‌పోర్టుకు నడుస్తున్న విద్యుత్ బస్‌లు. ఆ తర్వాత ఫేమ్–2ను ముందుకు తెచ్చారు. ఫేమ్–1లో యజమానులకు బస్ ఖరీదులో సగం (రూ.కోటి) సబ్సిడీగా ఇస్తే, ఫేమ్–2లో బస్ ఖరీదులో 50శాతం కంపెనీలకు సబ్సిడీగా ఇచ్చారు. ఈ పథకం కింద 5165 బస్‌లు కేంద్ర నిధులతో సమకూర్చారు. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం నేషనల్ ఎలక్ట్రికల్ బస్‌ల ప్రోగ్రాం (ఎన్ఇబిపి) ద్వారా కొన్ని విధాన నిర్ణయాలు మార్చారు. అప్పటివరకు పెట్టుబడులపై సబ్సిడీలు ఇచ్చే పద్ధతిని మార్చి ఆపరేషనల్ సబ్సిడీలు ఇచ్చే పద్ధతి ముందుకు తెచ్చారు. అందులో నుండి ముందుకు వచ్చిన పథకమే 'పీఎం ఈ–బస్ సేవా" పథకం. ఈ పథకం కింద 20వేల కోట్లతో 10వేల బస్‌లకు పిపిపి (జిసిసి) పద్ధతిలో తెచ్చి ఆర్టీసిలపై రుద్దారు. అదే తరహాలో ముందుకు తెచ్చిన పథకం "పీఎం ఈ డ్రైవ్" పథకం. 10,900 కోట్లతో ప్రకటించిన ఈ పథకం అమల్లోకి రావలసి ఉంది.అంతేకాక ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ (పిఎల్ఐ) పేరుతో ఆటోమోబైల్ ఇండస్ట్రీకి రూ.25,938 కోట్లు, బ్యాటరీ స్టోరేజి కోసం అడ్వాన్స్‌డ్ కెమిస్ట్రీ సెల్ (ఎసిసి)లకు 18,100 కోట్లు, మొత్తం 44,038 కోట్లు కేంద్ర బడ్జెట్‌లో కేటాయించారు. ఆర్టీసిలను ఆదుకోవడానికి నేరుగా ఒక్క రూపాయి ఇవ్వడానికి ముందుకురాని ప్రభుత్వాలు పర్యావరణం పేరుతో వేల కోట్ల రూపాయలు పెట్టుబడిదారులకు లబ్ధి చేకూరుస్తున్నాయి. విద్యుత్ బస్‌ల నిర్వహణ పేరుతో మనం తిరిగి సృష్టించలేని భూమి కూడా కార్పొరేటర్లకు కట్టబెడుతున్నాయి. ఏ ప్రజా రవాణా సంస్థ అయినా ఒక శతాబ్దకాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని భూమిని సమకూర్చాలి. అదే ముందుచూపుతో ఉమ్మడి ఆర్టీసీ అనేక వేల ఎకరాల భూమిని సమకూర్చింది. ఆర్టీసి మీద అధ్యయనం చేసిన ఐఐటీ బెంగళూరు నివేదికలో కూడా ఆర్టీసి అప్పుల్లో ఉన్నప్పటికి, వేల ఎకరాల భూమిని సమకూర్చుకోవడం గొప్ప విషయమని అంగీకరించింది. హైబ్రీడ్ పద్ధతిలో విద్యుత్ బస్సుల నడపడంతో పాటు, పూర్తిగా డిపోలను ఖాళీచేసి విద్యుత్‌బస్‌ల సంస్థకు అప్పచెప్పడం కోసం పాలకులు ప్రయత్నిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 19, తమిళనాడులో 5 డిపోల స్థలాలను ఆ రకంగా ఇవ్వడానికి చూస్తున్నారు. దీన్ని వ్యతిరేకించాల్సిన అవసరం ఉన్నది. టిజీఆర్టీసిలో ఇప్పటివరకు 575 విద్యుత్ బస్‌లు నడుస్తున్నాయి. నిజామాబాద్–2, వరంగల్–2, హయత్‌నగర్, హెచ్‌సియు, నల్లగొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్‌ల నుండి విద్యుత్ బస్‌లు నడుపుతున్నారు. హైదరాబాద్‌కు పిఎమ్ ఇ–బస్ సేవా పథకం క్రింద 2000 బస్‌లు కేటాయించారు. ఈ బస్‌లు వస్తే మొత్తం హైదరాబాద్‌లో విద్యుత్ బస్‌లే అవుతాయి. పిఎమ్ఇబస్ పథకం కింద కిలోమీటర్ రూ.24 సబ్సిడీ ఇచ్చినా కి.మీ.కి ఎనిమిది రూపాయలు ఆదాయం కంటే ఎక్కువ చెల్లించాల్సి వస్తున్నది. బస్‌ల సంఖ్య పెరిగితే ఆర్టీసిపై ఆ మేరకు భారం పెరుగుతుంది. దీన్ని ఎలా భర్తీ చేస్తారు? విద్యుత్ బస్‌ల వల్ల (జిసిసి పద్ధతి వల్ల) వేలాది మంది కార్మికులు ఉద్యోగాలు ప్రమాదంలో పడ తాయి. గ్యారేజి కార్మికులు, డ్రైవర్లు ప్రధాన బాధితులుగా ఉంటే తర్వాత మిగిలిన క్యాటగిరీలు ఉంటాయి. డీజిల్‌పై పెడుతున్న ఖర్చును తగ్గించడం కోసం, వాతావరణ, శబ్దకాలుష్యాన్ని తగ్గించడం పేరుతో దేశంలోని ఆర్టీసీల్లో విద్యుత్ బస్‌లను కేంద్రం ముందుకు తెచ్చింది. అయితే విద్యుత్‌బస్ విధానంలో మౌలిక మార్పులు చేయాలని, ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టీడబ్ల్యూఎఫ్) డిమాండ్ చేస్తోంది. అలాగే కేంద్రం విద్యుత్ బస్‌ల కోసం యజమానులకు ఇస్తున్న సబ్సిడీలను, నిధులను, వయబిలిటీ గ్యాప్ ఫండ్‌లను ఆర్టీసిలకు ఇవ్వాలని కోరు తున్నది. ఆర్టీసిలకున్న విలువైన భూములను విద్యుత్‌బస్‌ల పేరుతో ప్రయివేటు సంస్థలకు అప్పచెప్పే విధానం విరమిం చుకోవాలని హెచ్చరిస్తున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్ట ప్రకారం ఇవ్వాల్సిన నిధులను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ 2025 సెప్టెంబర్ 12న 'ఆర్టీసీ పరిరక్షణ దినం' పాటించాలని పిలుపునిస్తున్నది. ఈ డిమాండ్స్‌తో కూడిన బ్యాడ్జీలను ధరించి విధులకు హాజరు కావాలని కార్మికులను కోరుతున్నది.ఈ దేశవ్యాప్త కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టిజీఎస్‌ఆర్టీసి స్టాఫ్ అండ్‌వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

# సమగ్ర తుది ఓటర్ల జాబితా తయారీకి రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి

## హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మరియు జీహెచ్ఎంసీ కమిషనర్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిసెప్టెంబర్ 8, 2025:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలకు సంబంధించి తుది ఓటర్ల జాబితా సమగ్రంగా సిద్ధం చేసేందుకు అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి , జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ కోరారు.

సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమంపై రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

భారత ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా సెప్టెంబర్ 2, 2025న ప్రచురించామనీ అన్నారు. ముసాయిదా జాబితా ప్రకారం

మొత్తం 139 లొకేషన్ లు, 407 పోలింగ్ స్టేషన్లు ఉండగా 3 లక్షల 92 వేల 669 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు.

ఈ జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు అందజేసినట్లు, అలాగే తెలంగాణ ప్రధాన ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ వెబ్‌సైట్లలో కూడా అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్రానికి బూత్ లెవల్ ఏజెంట్లను (%దీూాం%) నియమించి, పారదర్శకంగా, ఖచ్చితంగా జాబితా సవరణలో భాగస్వాములు కావాలని పార్టీ ప్రతినిధులను కోరారు.

సెప్టెంబర్ 17 వరకు దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు అవకాశం ఉందన్నారు.

జూలై 1, 2025 నాటికి 18 ఏళ్లు పూర్తిచేసుకున్న అర్హులైన పౌరులు, సెప్టెంబర్ 17లోపు తప్పనిసరిగా ఓటరుగా నమోదు అయ్యేలా చూడాలన్నారు.

జాబితాలో ఏమైనా సవరణలు, మార్పులు చేర్పులు చేయాల్సి ఉంటే సెప్టెంబర్ 17లోపు సంబంధిత దరఖాస్తు ఫారాలు సమర్పించాలని చెప్పారు.

ఇప్పటి వరకు ఫారం–6, 6%ూా%, 7, 8 ద్వారా వచ్చిన 2,855 దరఖాస్తులు , అభ్యంతరాల్లో 8.62 శాతం దరఖాస్తులను పరిష్కరించామని, మిగతా దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని కర్ణన్ తెలిపారు.

జూబ్లిహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతి అర్హులైన ఓటరును జాబితాలో చేర్చేందుకు, తప్పులేని ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు రాజకీయ పార్టీల సహకారం అత్యంత అవసరమని అన్నారు.

తుది ఓటర్ల జాబితా సెప్టెంబర్ 30, 2025న ప్రచురించబడుతుందని పేర్కొన్నారు.

సమావేశానికి ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ విజయవన్ శి, అదనపు కమిషనర్ (ఎలక్షన్స్) మంగళతాయారు హాజరయ్యారు.

రాజకీయ పార్టీల తరపున నందేశ్ కుమార్ (బహుజన్ సమాజ్ పార్టీ), పి. వెంకటరమణ, పవన్ కుమార్ (భారతీయ జనతా పార్టీ), విజయ్ మల్లంగి (ఆమ్ ఆద్మీ పార్టీ), ఎం. శ్రీనివాసరావు (కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా%–%మార్క్సిస్టు), రాజేష్ కుమార్ (ఇండియన్ నేషనల్ కాంగ్రెస్), వై. జయసింహ, కె. మాధవ్ (భారత్ రాష్ట్ర సమితి), కె. జోగేందర్ సింగ్, ప్రశాంత్ యాదవ్ (తెలుగుదేశం పార్టీ), సయ్యద్ ముస్తాక్ (ఎఐఎంఐఎం) తదితరులు హాజరయ్యారు.

సమావేశానికి ముందుగా, హైదరాబాద్ జిల్లాలో జీఐఎస్ ఆధారిత నజరి నక్ష తయారీ కార్యాచరణ




హేమంత్ కేశవ్ పాటిల్, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ బోర్డు జాయింట్ సీఈఓ పల్లవి ప్రణాళికపై జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్ వి కర్ణన్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.

# ప్రజావాణి ఆర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి: కమీషనర్ ఆర్.వి.కర్ణన్

## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 140 ఆర్జీలు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** సెప్టెంబర్ 08, 2025: ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులు, విన్నపాలను సత్వరమే పరిష్కరించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు కమీషనర్ కు తమ విన్నపాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రజల నుండి అందిన ఫిర్యాదులను కమీషనర్ క్షుణ్ణంగా పరిశీలించి సత్వర పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమీషనర్ ఆర్.వి కర్ణన్ మాట్లాడుతూ... ప్రజల విన్నపాల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని అధికారులను ఆదేశించారు. అర్జీదారులు ఒకే సమస్య పై పదేపదే రాకుండా హెచ్ఓడి లు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 51 విన్నపాలు రాగా, అందులో టౌన్ ప్లానింగ్ విభాగానికి 25, హెల్త్ అండ్ శానిటేషన్ 8, ట్యాక్స్ సెక్షన్ 7, ఇంజనీరింగ్, ఫైనాన్స్ అకౌంట్ విభాగాలకు 4 చొప్పున, ల్యాండ్ అక్విజిషన్ విభాగానికి ఒక ఫిర్యాదు అందగా, ఫోన్ ఇన్ ద్వారా 2 ఫిర్యాదులు అందాయి.

జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 89 అర్జీలు వచ్చాయి. అందులో సికింద్రాబాద్ జోన్ లో 28, కూకట్ పల్లి జోన్ లో 24, శేరిలింగంపల్లి జోన్ లో15, చార్మినార్ జోన్ లో 12, ఎల్బీనగర్ జోన్ లో 10 ఫిర్యాదులు అందాయి.

కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు వేణు గోపాల్, రఘు ప్రసాద్, గీతా రాధిక, సుభద్రాదేవి, సిసిపి శ్రీనివాస్, అడిషనల్ ఎస్.పి (విజిలెన్స్) సుదర్శన్, సి ఈ రత్నాకర్, హౌసింగ్ సి ఈ నిత్యానంద, అడిషనల్ సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్, చీఫ్ వెటర్నరీ అబ్దుల్ వకీల్, తదితరులు పాల్గొన్నారు.

# మేడారం అభివృద్ధికి సంబంధించిన పనులు వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలి

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



మేడారం అభివృద్ధికి సంబంధించిన పనులు వంద రోజుల్లో పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మేడారం, బాసర ఆలయాల అభివృద్ధిపై ముఖ్యమంత్రి గారు ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు.

ఈ సందర్భంగా మేడారం, బాసర ఆలయాల అభివృద్ధికి సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను అధికారులు వివరించగా, మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతర నాటికి భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. మేడారం అభివృద్ధికి సంబంధించి పలు డిజైన్లను పరిశీలించిన ముఖ్యమంత్రి వంద రోజుల్లో అభివృద్ధి పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు ఉండాలని అన్నారు.

ప్రపంచంలో అతిపెద్ద గిరిజన పండుగకు సంబంధించి నిర్మాణాలు పూర్తిగా సహజ సిద్ధమైన రాతి కట్టడాలతో చారిత్రాత్మకంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. భక్తులకు సౌకర్యంగా ఉండేలా ఎంట్రీ, ఎగ్జిట్, పార్కింగ్ వసతులు అన్నీ సక్రమంగా ఉండాలని చెప్పారు.

భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని జంపన్న వాగులో నీరు నిలిచేలా ప్రాంతాల వారిగా చెక్ డ్యామ్‌ల నిర్మాణాలకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఈ వారంలో మేడారంకు వచ్చి క్షేత్రస్థాయి పరిశీలన చేస్తానని చెప్పారు.

దీనితో పాటు బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ దేవాలయ విస్తరణ, అభివృద్ధికి సంబంధించిన ముఖ్యమంత్రి గారు పలు సూచనలు చేశారు. అన్ని దేవాలయాల అభివృద్ధికి సంబంధించి స్థానిక సెంటిమెంట్‌ను గౌరవించడంతోపాటు, స్థానిక నిపుణులు, పూజారుల అభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీనివాస రాజు , దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏళ్ల నాటి చేతిపంపు..

## ఉబికి వస్తున్న నీరు

ముథ్, సెప్టెంబర్ 8: ఆదిలాబాద్ జిల్లాలోని బోరింగ్‌గూడ గ్రామంలో 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన చేతిపంపు నుంచి నిరంతరాయంగా నీరు ఉబికి వస్తోంది. ఈ బోరే గ్రామానికి ప్రధాన నీటి వనరుగా ఉంది. హైడ్రాలిక్ ప్రెషర్ కారణంగా భూగర్భ జలాలు ఇలా చేతిపంపు నుంచి పైకి వస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. గ్రామానికి బోరింగ్‌గూడ అనే పేరు రావడానికి ఈ బోరే కారణమని గ్రామస్థులు చెబుతున్నారు.

ఏళ్ల నాటి చేతిపంపు..

ఉబికి వస్తున్న నీరు

ముథ్, సెప్టెంబర్ 8: ఆదిలాబాద్ జిల్లాలోని బోరింగ్‌గూడ గ్రామంలో 50 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన చేతిపంపు నుంచి నిరంతరాయంగా నీరు ఉబికి వస్తోంది. ఈ బోరే గ్రామానికి ప్రధాన నీటి వనరుగా ఉంది. హైడ్రాలిక్ ప్రెషర్ కారణంగా భూగర్భ జలాలు ఇలా చేతిపంపు నుంచి పైకి వస్తున్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. గ్రామానికి బోరింగ్‌గూడ అనే పేరు రావడానికి ఈ బోరే కారణమని గ్రామస్థులు చెబుతున్నారు.

# ఎర్ర సముద్రంలో తెగిన కేబుల్స్..

## పలు దేశాలకు ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం

ఎర్ర సముద్రంలో కేబుల్స్ తెగిపోవడంతో పాకిస్థాన్ సహా మధ్య ప్రాచ్య దేశాల్లో ఇంటర్నెట్ సేవలకు అంతరాయం ఏర్పడింది. పాకిస్థాన్, యూఏఈ దేశాల్లో ఇంటర్నెట్ వేగం మందగించిందని ప్రముఖ వాచ్ డాగ్ ఆర్గనైజేషన్ నెట్ బ్లాక్స్ ఓ ప్రకటనలో వెల్లడించింది. జెడ్డా సమీపంలో కేబుల్స్ కట్ అయినట్లు పేర్కొంది. అయితే, సముద్రం అడుగున్న ఉన్న ఈ కేబుల్స్ ఎలా తెగాయనే దానిపై స్పష్టత లేదని నిపుణులు చెబుతున్నారు. మరొక వాదన ప్రకారం.. హౌతీ రెబెల్స్ ఉద్దేశపూర్వకంగానే దాడులు జరిపి కేబుల్స్ కట్ చేశారనే ప్రచారం జరుగుతోంది. యెమెన్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న హౌతీ రెబెల్స్ గతంలో ఇజ్రాయెల్ కు హెచ్చరికలు జారీ చేశారు. గాజాలోని హమాస్ తీవ్రవాదులపై దాడులు ఆపాలని వార్నింగ్ ఇచ్చారు. ఈమేరకు ఇజ్రాయెల్ పై ఒత్తిడి పెంచేందుకే హౌతీ రెబెల్స్ ఎర్ర సముద్రంలో కేబుల్స్ కట్ చేసి ఉండొచ్చనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంలోనూ ఇలాగే ఇంటర్నెట్ కేబుల్స్ కట్ చేశారని ఆరోపణలు రాగా హౌతీ రెబెల్స్ ఖండించారు. తాజా ఘటనపై మాత్రం ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు. సౌదీ, యూఏఈ, పాకిస్థాన్ సహా పలు దేశాల్లో ఇంటర్నెట్ వినియోగదారులు సమస్యను ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

# మరోసారి భారత్‌పై

## పీటర్ నవారో మాటలతో దాడి



ఓవైపు ఇండియాపై అదనపు సుంకాలతో యూఎస్ ప్రెసిడెంట్ దాడి చేస్తుండగా..మరో వైపు ఆదేశ ప్రభుత్వాధికారులు మాటలతో భారత్ పై విరుచుపడుతున్నారు. తాజాగా మరోసారి ట్రంప్ సీనియర్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై విమర్శల దాడి చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సీనియర్ వాణిజ్య సలహాదారు పీటర్ నవారో మరోసారి భారత్‌పై విమర్శల దాడి చేశారు. ఈ సారి ఆయన ఎలాన్ మస్క్‌తో పాటు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌ను సైతం టార్గెట్ చేశారు. ఎక్స్ ఫ్యాక్ట్‌చెక్ 'తప్పుదారి పట్టించేదని మండిపడ్డారు. రష్యా నుంచి చౌకగా ముడి చమురును కొనుగోలు చేస్తూ భారత్ లాభాలను ఆర్జిస్తోందని.. ఆయిల్ కొనుగోలుతో వచ్చిన డబ్బుతో రష్యా యుద్ధ యంత్రాన్ని నడిపిస్తుందని పీటర్ నవారో ఆరోపించారు. 'భారత్ అధిక సుంకాలు అమెరికన్ ఉద్యోగాలను చంపుతోందని.. భారత్ లాభం కోసమే రష్యన్ చమురును కొనుగోలు చేస్తుంది. ఈ ఆదాయం రష్యాకు యుద్ధంలో బలాన్ని ఇస్తుంది. ఉక్రేనియన్లు, రష్యన్లు చనిపోతున్నారు. తర్వాత ఎక్స్ యజమాని ఎలోన్ మస్క్‌పై సైతం నవారో విమర్శలు గుప్పించారు. 'వావ్! ఎలోన్ మస్క్ ప్రజల పోస్టులలోకి ప్రచారాన్ని అనుమతిస్తున్నారు. ఫ్యాక్ట్‌చెక్ అర్థం లేనిదని.. భారతదేశం లాభాపేక్ష కోసం మాత్రమే రష్యన్ చమురును కొనుగోలు చేస్తుందని.. యుద్ధానికి ముందు భారతదేశం రష్యా నుంచి చమురు కొనుగోలు చేయలేదన్నారు. ఉక్రేనియన్లను చంపడం ఆపండి.. అమెరికన్ ఉద్యోగాలను తొలగించడం ఆపండి అంటూ స్పందించారు. ఇదిలా ఉండగా.. భారత్‌పై అమెరికా ఇప్పటి వరకు 50శాతం సుంకాలు విధించిన విషయం తెలిసిందే. దాంతో భారత్ ఎగుమతులపై 50శాతం కంటే ఎక్కువగా సుంకాలు ఉన్నాయి. బ్రెజిల్ కంటే అత్యధికం.

# ఆగని ఇజ్రాయిల్ మారణహోమం



వేలాది మంది పాలస్తీనియన్లు మతి చెందినా ఇజ్రాయిల్ మారణహౌమాన్ని ఆపడం లేదు. తాజాగా గాజాపై శుక్రవారం జరిపిన దాడులతో ఏడుగురు చిన్నారులతో సహా 50 మందికిపైగా పాలస్తీనియన్లు మతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. అలాగే శనివారం తెల్లవారుజాము నుంచే ఇజ్రాయిల్ దాడులకు పాల్పడింది. ఉత్తర గాజాలోని పాలస్తీనియన్ల ఇండ్లను లక్ష్యంగా చేసుకుని దాడులు చేసింది. గాజా నగరంలో జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఒక ఎత్తైన భవనాన్ని ఇజ్రాయిల్ సైన్యం ధ్వంసం చేసింది. దీంతో అక్కడ కూడా నరక ద్వారాలు తెరుచుకున్నాయని ఇజ్రాయిల్ రక్షణశాఖ మంత్రి ఇటామర్ బెన్-గ్విర్ అన్నారు. శనివారం అల్ షిఫా ఆస్పత్రిపై జరిపిన దాడిలో ఒక చిన్నారుతో సహా ఐదుగురు మతి చెందారు. అలాగే అల్ షుహాదా స్క్వేర్‌కు పశ్చిమాన ఉన్న శరణార్థి శిబిరంపై ఇజ్రాయిల్ సైన్యం బాంబుదాడికి పాల్పడడంతో ఐదుగురు మతి చెందారు. పలువురికి గాయాలయ్యాయి. కాగా, అక్టోబర్ 7, 2023లో మొదలైన గాజాపై ఇజ్రాయిల్ దాడిలో అధికారిక లెక్కల ప్రకారం 64,300 మంది చనిపోయారు. 162,005 మంది గాయాలపాలయ్యారు.

# ఉక్రెయిన్‌పై 800కు పైగా డ్రోన్లు,

## డెకోయ్‌లతో రష్యా ఎటాక్..



రష్యా ఆదివారం ఉక్రెయిన్ రాజధాని కీవ్‌పై డ్రోన్లు, క్షిపణులతో దాడులు చేసింది. యుద్ధం మొదలయినప్పటి నుంచి ఇదే అతి పెద్ద వైమానిక దాడి అంటున్నారు. ఈ దాడిలో కనీసం ఇద్దరు చనిపోగా, కీలకమైన ప్రభుత్వ భవనాల కప్పు నుంచి పొంగలు లేస్తున్నాయి. రష్యా 805 డ్రోన్లు, డెకోయ్‌లతో ఈ దాడి చేసిందని అధికారులు తెలిపారు. అంతేకాక రష్యా 13 వివిధ రకాల క్షిపణులను కూడా ప్రయోగించింది. కాగా ఉక్రెయిన్ 747 డ్రోన్లు, నాలుగు క్షిపణులను కూల్చేసింది. కాగా దాడిలో ఇద్దరు చనిపోయారని, 15 మంది గాయపడ్డారని ఉక్రెయిన్ అధికారులు తెలిపారు. యుద్ధం ముగిసిన తర్వాత ఉక్రెయిన్ 'భరోసా దళం'గా దళాలను మోహరిస్తామని 26 ఉక్రెయిన మిత్ర దేశాలు ప్రతిజ్ఞ చేసిన తర్వాత, యుద్ధాన్ని ఆపమని యూరోపియన్ నాయకులు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌పై ఒత్తిడి పెంచిన తర్వాత ఈ దాడి జరిగిందన్నది గమనార్హం. ఇదిలావుండగా శాంతి ఒప్పందం కోసం పుతిన్‌తో చర్చలు జరుపుతానని, కలుస్తానని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. యుద్ధాన్ని ముగించేందుకు రష్యా మీద ఆంక్షలు విధించాలని కూడా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను కోరారు.

# వెనిజులాపై దాడులకు అమెరికా యత్నాలు

వెనిజులాలో మాదక ద్రవ్యాల వ్యాపారం చేసే వారిపై పోరాడే పేరుతో ఎఫ్-35 యుద్ధ విమానాలను పుయర్టో రికోలో మోహరించాలని అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్ ఆదేశించారు. వెనిజులా అధ్యక్షుడు నికొలస్ మదురోపై ఒత్తిడి పెంచడానికి ట్రంప్ ఈ ఎత్తుగడ పన్నారని పరిశీలకులు అభిప్రాయపడ్డారు. ఇప్పటికే పది యుద్ధ విమానాలను పుయర్టో రికో వైమానిక క్షేత్రానికి పంపడం జరిగిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. లాటిన్ అమెరికాకు చెందిన మాదక ద్రవ్యాల వ్యాపారులు వెనిజులాలో కార్యకలాపాలు సాగిస్తున్నారని అమెరికా ఆరోపిస్తోంది. ఈ వ్యాపారులను 'నార్కో-ఉగ్రవాద' సంస్థలుగా చూపుతోంది. వెనిజులా భూభాగంలో మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాలపై దాడులు చేయాలని ట్రంప్ ప్రభుత్వం యోచిస్తోందని సీఎన్ఎస్ వార్తా సంస్థ తెలిపింది. వెనిజులాలోనూ, మొత్తంగా లాటిన్ అమెరికాలోనూ హింసకు ఆజ్యం పోసే ప్రయత్నాలకు స్వస్తి చెప్పాలని అమెరికాను మదురో హెచ్చరించారు. సార్వభౌమత్వాన్ని, శాంతి హక్కును, స్వతంత్రతను అమెరికా గౌరవించాలని హితవు పలికారు. 'నేను ట్రంప్‌ను గౌరవిస్తాను. మా మధ్య విభేదాలు సైనిక ఘర్షణకు దారితీయకూడదు' అని అభిప్రాయపడ్డారు. చర్చలకు వెనిజులా ఎప్పుడూ సిద్ధమేనని తెలిపారు. ఒకవేళ వెనిజులాపై దాడి జరిగితే అది వెంటనే సాయుధ ఆందోళనకు దారితీస్తుందని మదురో ఈ వారం ప్రారంభంలోనే చెప్పారు. అయితే వెనిజులాలో అధికార మార్పిడి గురించి అమెరికా మాట్లాడడం లేదని ట్రంప్ అన్నారు. అక్కడ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగాలని మాత్రమే కోరుకుంటోందని తెలిపారు.వెనిజులా ప్రాదేశిక జలాల వెలుపల అమెరికా ఇప్పటికే యుద్ధ విమానాలను, నౌకాదళ సిబ్బందిని, అణుశక్తితో అత్యంత వేగంగా దాడి చేయగల జలాంతర్గాములను మోహరించింది.కాగా తన క్షిపణి విధ్వంసక యూఎస్ఎస్ జాసన్ దన్‌హామ్ సమీపంలో ఎగిరేందుకు వెనిజులా రెండు ఎఫ్-16 ఫైటర్ విమానాలను పంపి కవ్వింపు చర్యలకు పాల్పడిందని అమెరికా ఆరోపించింది. వెనిజులా జెట్ విమానాలు తమ నౌకలకు హాని కలిగిస్తాయని షిప్ కమాండర్లు భావిస్తే వాటిని కూల్చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని ట్రంప్ చెప్పారు.

# భారత్‌తో సంబంధం ప్రత్యేకమైనది:



రష్యా నుంచి చమురు కొనుగోలు, అమెరికా వస్తువులను తన మార్కెట్‌లోకి అనుమతించేందుకు నిరాకరించడం, చైనాతో స్నేహ సంబంధాలను కొనసాగించడం వంటి భారత్ చర్యలు అమెరికా అధ్యక్షుడు డోనాల్ట్ ట్రంప్‌ను ఆగ్రహానికి గురి చేస్తున్న విషయం తెలిసిందే. భారత్‌ను చైనాకు కోల్పోయామంటూ ఆయన తాజాగా తన ట్రూత్ సోషల్ వేదికలో వ్యాఖ్యానించారు. అయితే ఇప్పుడు వీటన్నింటికీ భిన్నంగా ట్రంప్ తన ఓవల్ కార్యాలయంలో పాత్రికేయులతో ముచ్చటిస్తూ భారత్, అమెరికా మధ్య ప్రత్యేక సంబంధం ఉన్నదని చెప్పారు. ఈ సంబంధాలకు విఘాతం కలుగుతుందంటూ వచ్చిన వార్తలను ఆయన తోసిపుచ్చారు. 'విచారించాల్సిన అవసరమే లేదు. కొన్ని సందర్భానుసారంగా అలా జరిగిపోతూ ఉంటాయి' అని ట్రంప్ తెలిపారు. ప్రధానితో తన వ్యక్తిగత బంధం చెక్కుచెదరకుండా అలాగే ఉండిపోతుందని చిరునవ్వుతో అన్నారు. 'మోడీతో నా స్నేహం ఎప్పుడూ కొనసాగుతూనే ఉంటుంది. ఆయన చాలా గొప్ప ప్రధాని. గొప్ప వ్యక్తి. మేము ఎప్పుడూ స్నేహితులమే. అయితే ఆయన ప్రస్తుతం చేస్తున్న పని నాకు నచ్చడం లేదు' అని చెప్పుకొచ్చారు. ట్రంప్ వ్యాఖ్యల వీడియో క్లిప్పింగ్ వెలుగు చూడగానే మోడీ వెంటనే దానిని తన ఎక్స్ ఖాతాలో కోట్ చేశారు. మాస్కో నుంచి భారత్ నిరంతరం చమురును కొనుగోలు చేస్తుండడంపై ట్రంప్ మరోసారి అసంతృప్తి వ్యక్తం చేశారు. 'రష్యా నుంచి భారత్ పెద్ద మొత్తంలో చమురును కొనుగోలు చేయడం నన్ను ఎంతగానో అసంతృప్తికి గురిచేసింది. ఆ విషయాన్ని వారికి తెలియజేశాను. మేము భారత్‌పై భారీ సుంకాన్ని విధించాం. యాభై శాతం టారిఫ్%ౌ%చాలా ఎక్కువ సుంకం. మోడీతో నేను బాగానే ఉంటున్నాను. ఆయన చాలా గొప్ప వ్యక్తి. కొన్ని నెలల క్రితం ఇక్కడికి వచ్చారు' అని అన్నారు. ట్రంప్ వ్యాఖ్యలపై మోడీ స్పందిస్తూ ఆయన అభిప్రాయాలను, తమ సంబంధాలపై ఆయన సానుకూల అంచనాను గౌరవిస్తానని తెలిపారు. భారత్, అమెరికా దేశాలు సానుకూలమైన, ముందుచూపుతో కూడిన సమగ్ర, అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయని మోడీ చెప్పారు.

# రష్యా క్యాన్సర్ వ్యాక్సిన్ సిద్ధం

ప్రాణాంతక క్యాన్సర్ నివారక మందు ఎంటెరోమిక్స్ వ్యాక్సిన్‌ను రష్యా శాస్త్రజ్ఞులు రూపొందించారు. ప్రయోగశాల పరీక్షలకు దీనిని సిద్ధం చేశారు. ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీ ఆధారంగా ఈ టీకాను తయారు చేసినట్లు శాస్త్రజ్ఞులు తెలిపారు. కొవిడ్ 19 టీకాను కూడా ఈ పద్ధతిలోనే కరోనా దశలో విజయవంతంగా రూపొందించారు. మనిషి శరీరంలో క్యాన్సర్ కణాలను దెబ్బతీసేందుకు వీలుగా ఈ టీకా ప్రోటీన్లను ఉత్పత్తి చేస్తుంది. మనిషి కణజాలంలోని క్యాన్సర్ కారక కణాలను గుర్తించి, వాటిపై దాడికి ఈ వ్యాక్సిన్ ద్వారా వీలేర్పడుతుంది. కణజాలాల్లోని శక్తివంతమైన రోగనిరోధక శక్తిని ప్రాతిపదికగా చేసుకుని రూపొందించే శాస్త్రీయ పద్ధతిని ఎంఆర్ఎన్ఏ టెక్నాలజీగా వ్యహరిస్తారు. ప్రస్తుతానికి క్లినికల్ టెస్టులకు దీనిని పంపించారు. అక్కడ కూడా దీని పనితీరు బాగా ఉంటే, దీనిని రష్యా ప్రభుత్వం ఉచితంగా ప్రజలకు అందించేందుకు ఏర్పాట్లు చేసుకుంది.క్యాన్సర్ టీకా గురించి రష్యాకు చెందిన ఔషధ అధికారిక ఫెడరల్ మెడికల్ అండ్ బయోలాజికల్ ఏజెన్సీ (ఎఫ్ఎంబిఏ) అధికార ప్రకటన వెలువరించింది. సంవత్సరాల తరబడి సాగిన పరిశోధనల తరువాత ఈ టీకాను రూపొందించినట్లు సంస్థ డైరెక్టర్ వెరోనిక స్కదర్‌త్సోవ తెలిపారు. ట్రయల్స్‌లో సంతృప్తికర ఫలితాలు వచ్చాయని వివరించారు. ప్రత్యేకించి క్యాన్సర్ కణాలను లక్షంగా చేసుకునే ఈ టీకా పనిచేస్తుంది. క్రమపద్ధతిలో ఈ టీకాను అన్ని రకాల క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల చికిత్సకు వాడేందుకు వీలుంటుంది.

# మహాఘట్‌బంధన్‌లో సీట్ల హెడేక్..

## గత పెర్ఫార్మెన్స్ ఆధారంగా సీట్లు ఇస్తారా?




బీహార్: బిహార్ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో సీట్ల పంపకం మరింత జటిలంగా మారుతోంది. విపక్ష మహాఘట్‌బంధన్ కూటమిలో మరో రెండు కొత్త పార్టీలు చేరడంతో ఈ లెక్కలు మరింత క్లిష్టంగా మారాయి. హేమంత్ సోరెన్‌కు చెందిన జార్ఖండ్ ముక్తి మోర్చా, పశుపతి పరస్‌కు చెందిన ఎల్జేపీ ఈ విపక్ష కూటమిలో చేరాయి. దీంతో ఈ కూటమిలోని పార్టీల సంఖ్య 8కి చేరింది. ఇప్పటికే కాంగ్రెస్, సీపీఐ-ఎంఎల్ పార్టీలు గత ఎన్నికల్లో తమకు కేటాయించిన వాటికంటే ఎక్కువ సీట్లు ఇవ్వాలని డిమాండ్లు చేస్తున్న నేపథ్యంలో.. కొత్త పార్టీలు కూటమిలో చేరడం ఈ లెక్కలను మరింత జటిలం చేసింది. బిహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ సీట్లు ఉండగా.. వీటిని ఈ 8 పార్టీలు ఎలా పంచుకుంటాయనే అంశం చర్చనీయాంశంగా మారింది. పశుపతి పరస్‌ను ఉపయోగించుకొని పాశ్వాన్ కుటుంబానికి పడే ఓట్లను చీల్చేందుకు విపక్ష కూటమి ప్రయత్నిస్తుందనడంలో సందేహం లేదు. ముఖ్యంగా పాశ్వాన్ కుటంబం స్వస్థలమైన ఖగారియా వంటి సీట్లలో పరస్ కార్డుతో ఫలితాలను మార్చేందుకు మహాఘట్‌బంధన్ ప్రయత్నించడం ఖాయంగా కనిపిస్తోంది. కాబట్టి తమకు కనీసం 2-3 సీట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారట. ఈ సీట్లలో తను, తన కుమారుడు పోటీ చేయాలనేది ఆయన ప్లాన్. ఇక జార్ఖండ్‌లో అధికారంలో ఉన్న జేఎంఎం.. ఆర్జేడీ, కాంగ్రెస్ రెండు పార్టీలకు కేబినెట్ బెర్తులు ఇచ్చి ప్రభుత్వంలో భాగస్వాములను చేసింది. కాబట్టి ఆ పార్టీకి బిహార్‌లో కూడా సీట్లు కేటాయించడం కూటమి బాధ్యతగా మారింది. అలా చేయకపోతే జార?ండ్‌లో పవర్‌ఫుల్‌గా ఉన్న జేఎంఎం.. ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పేసే ప్రమాదముంది. ఈ క్రమంలోనే జార్ఖండ్ బోర్డర్‌కు సమీపంలోని బంకా, ముంగర్, భగల్‌పూర్ వంటి సీట్లు తమకు కేటాయించాలని జేఎంఎం డిమాండ్ చేస్తోంది. ఇక ముకేష్ సాహ్నీ నేతృత్వంలోని వీఐపీ (వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ) ఏకంగా 50 సీట్లు కావాలని అడుగుతోంది. కూటమి గెలిస్తే తనకు డిప్యూటీ సీఎం పదవి కూడా ఇవ్వాలని సాహ్నీ ఇప్పటికే డిమాండ్ చేశారు. ఏదో ఒకటి చేసి 20-25 సీట్లకు సాహ్నీని ఒప్పించాలని కూటమి పెద్దలు భావిస్తున్నారట. దీంతో కాంగ్రెస్ సీట్లలో కోత పడే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇక గత ఎన్నికల్లో మెరుగైన ప్రదర్శన చేసిన సీపీఐ-ఎంఎల్ కూడా తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని అడుగుతున్నట్లు తెలుస్తోంది.

# ఎనిమిదికి చేరిన మహాఘట్‌బంధన్ పార్టీల సంఖ్య

పాట్నా: బిహార్ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో సీట్ల పంపకం మరింత జటిలంగా మారుతోంది. ఇప్పటికే ఎన్డీయే. మహాఘట్‌బంధన్ కూటములు ఈ అంశంపై చర్చలు ప్రారంభించినట్లు తెలుస్తోంది. అయితే ఈ చర్చల్లో ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయి. అధికార ఎన్డీయే కూటమిలో చిరాగ్ పాశ్వాన్, జీతన్ రామ్ మాంఝీ, ఉపేంద్ర కుశావహ తదితరుల డిమాండ్లతో సీట్ల పంపకం సమస్యాత్మకంగా మారుతోందట. ఇప్పటికే పలుమార్లు సీఎం నితీశ్ కుమార్‌ను, ఆయన విధానాలను బహిరంగంగానే చిరాగ్ పాశ్వాన్ తప్పుబట్టిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ సరిగా లేదని కూడా పాశ్వాన్ ఆరోపించడం బిహార్ రాజకీయాల్లో పెద్ద దుమారం రేపింది. ఎన్డీయేలో సమస్యల నేపథ్యంలో మహాఘట్‌బంధన్‌లో అంతా సజావుగా సాగిపోతుందనుకుంటే పొరబాటే. ఎందుకంటే ఈ కూటమిలో కూడా సీట్ల లెక్కలు తలనొప్పులు సృష్టిస్తున్నాయి. దీనికితోడు తాజాగా హేమంత్ సోరెన్‌కు చెందిన జార?ండ్ ముక్తి మోర్చా, పశు పతి పరస్‌కు చెందిన ఎల్జేపీ కూడా విపక్ష కూటమిలో చేరాయి. దీంతో ఈ కూటమిలోని పార్టీల సంఖ్య 8కి చేరింది. ఇప్పటికే కాంగ్రెస్, సీపీఐ-ఎంఎల్ పార్టీలు గత ఎన్నికల్లో తమకు కేటాయించిన వాటికంటే ఎక్కువ సీట్లు ఇవ్వాలని డిమాండ్లు చేస్తున్న నేపథ్యంలో.. కొత్త పార్టీలు కూటమిలో చేరడం ఈ లెక్కలను మరింత జటిలం చేసింది.

# పది నెలల తర్వాత

# బయటపడ్డ భర్త అస్థిపంజరం

లక్నో: ఉత్తరప్రదేశ్ కాన్పూర్‌లో మరో ఘోరం చోటు చేసుకుంది. మేనల్లుడితో వివాహేతర సంబంధం పెట్టుకున్న భార్య.. భర్తను ప్రియుడితో కలిసి హతమార్చింది.పది నెలలు బాగానే మెయింటెన్ చేసిన.. చనిపోయిన వ్యక్తి తల్లి ఎంట్రీతో కేసులో కీలక మలుపు చోటు చేసుకుంది. అసలు నిజం బయటపడింది. బిథూర్‌కు చెందిన లక్ష్మీ భర్త శివ్‌బీర్ సింగ్‌తో బాగానే ఉన్నా మేనల్లుడు అమిత్ సింగ్‌పై మనసు పారేసుకుంది. ఇది కాస్త వివాహేతర సంబంధంగా మారింది. విషయం తెలిసిన భర్త హెచ్చరించడంతో.. గతేడాది నవంబర్ 2న టీలో మత్తుమందు కలిపి ఇచ్చింది. స్పృహ కోల్పోయాక అమిత్ గొడ్డలితో శివ్‌బీర్‌ను హతమార్చాడు. చనిపోయాడని నిర్ధారించుకునేందుకు లక్ష్మీ కూడా భర్తను బాదింది. ఆతర్వాత శవాన్ని ఇంటివెనుక పాతిపెట్టి.. బాడీ కుళ్లిపోయేందుకు 12 కిలోల ఉప్పు పోశారు. ఇలా పది నెలలు గడిచాయి. తాము సేఫ్ అనే అనుకున్నారు ప్రియుడు, ప్రియురాలు. కానీ శివ్ బీర్ సింగ్ తల్లి ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ రావడంతో ఆమెకు అనుమానం వచ్చింది. గత నెల ఆగస్టు 19న మిస్సింగ్ కేసు ఫైల్ చేసింది. దీంతో విచారించిన పోలీసులు.. తమదైన స్టైల్‌లో విచారిస్తే నిందితులు తప్పు ఒప్పుకున్నారు. పోలీసులు ఇంటి వెనుక పాతిపెట్టిన అస్థిపంజరాన్ని బయటకు తీశారు. నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

# పదేళ్లుగా వాళ్లను కాపాడుతుంది ఈసీనే: ఖర్గే



బెంగళూరు: ఎన్నికల కమిషన్ పై మరోసారి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే సంచలన వ్యాఖ్యలు చేశారు. పదేళ్లుగా ఈసీ ఓటు చోరులను కాపాడుతూ వస్తుందని ఆరోపించారు. కీలకమైన సమాచారాన్ని దాచి పెట్టిందని విమర్శించారు. 2023 కర్నాటక అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా నుండి ఓట్లను తొలగించడానికి చేసిన యత్నానికి సంబంధించిన కీలమైన డేటాను ఇప్పటి వరకు కమిషన్ బయటపెట్టలేదన్నారు. 2023 ఎన్నికల ముందు అలంద్ నియోజకవర్గంలో ఓటర్లను తొలగించాలని చేసిన ప్రయత్నాలను తమ పార్టీ బయటపెట్టిందని పేర్కొన్నారు. అప్పట్లో దీనివల్ల వేల మంది ఓటర్లు ఓటు హక్కును కోల్పోయారన్నారు. దీనికి సంబంధించిన స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ కీలక విషయాలను దాచిపెట్టి ఓటు చోరీ వెనక ఉన్నవారిని ఈసీ సమర్థంగా రక్షించిందని చెప్పారు. ఓటు చోరీకి పాల్పడుతున్న వారిని కాపాడడమే లక్ష్యంగా ఈసీ పదేళ్లుగా పనిచేస్తుందని తెలిపారు. దానికోసం చట్టాలను మార్చడానికి కూడా వెనకాడట్లేదన్నారు. అప్పుడు కర్ణాటకలో చేసిన విధంగానే ప్రస్తుతం బిహార్‌లో కూడా ఓటు చోరికి పాల్పడడానికి కేంద్రం, ఈసీ కుట్రలు చేస్తుందని ఆరోపించారు. ఈ కుట్రలో భాగంగా బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని ఓట్ల చోరీ ద్వారా గెలిచేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. కర్ణాటకలోనే కాకుండా మహరాష్ట్ర సహా ఇతర రాష్ట్రాల్లో కూడా ఎన్డీఏ ప్రభుత్వం ఓటు చోరి చేసిందని అన్నారు. త్వరలోనే ఎన్డీఏ డబుల్ ఇంజిన్ సర్కార్ కూలిపోతుందని, ఓటు చోరీకి వ్యతిరేకంగా బిహార్ లో చేపట్టిన ఓటర్ అధికార్ యాత్ర దేశవ్యాప్తంగా ఉద్యమంగా మారుతుందని అన్నారు.

# కొనసాగుతోన్న ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగుల సమ్మె



రాయ్‌పూర్ : ఛత్తీస్‌గఢ్‌లో డిమాండ్ల సాధన కోసం నిరసన చేపట్టిన జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం) ఉద్యోగుల సమ్మె ఆదివారం నాటికి 20వ రోజుకు చేరుకున్నది. ఇప్పటికే ఎన్‌హెచ్‌ఎంలో పని చేస్తున్న 14వేల మంది కాంట్రాక్టు సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామాలు చేసిన విషయం కూడా విదితమే. అయినప్పటికీ అక్కడి బీజేపీ సర్కారులో మాత్రం ఎలాంటి చలనమూ కనబడటం లేదు. దీంతో రాష్ట్రంలో అత్యవసర వైద్య సేవలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. విద్యా సంస్థలలో వైద్య పరీక్షలు జరగటం లేవు. ఫలితంగా రోగులు, రోగుల బంధువులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. దీంతో రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజాగ్రహాన్ని చవిచూస్తోంది. వైద్య సేవలకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కాగా 25 మంది ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగాల నుంచి తొలగిస్తూ అక్కడి బీజేపీ సర్కారు ఉత్తర్వులివ్వటం, ప్రభుత్వ చర్యను తప్పుపడుతూ ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న 14 వేల మంది కాంట్రాక్ట్ సిబ్బంది మూకుమ్మడిగా రాజీనామాలు సమర్పించటం రాష్ట్రంలో సంచలనంగా మారిన విషయం విదితమే. కాగా న్యాయబద్ధమైన తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ ఉద్యోగులు ప్రారంభించిన సమ్మె ఆదివారం 20వ రోజుకు చేరింది. ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులు గత నెల 18న ఆందోళన ప్రారంభించారు. తమ సర్వీసులను రెగ్యులర్ చేయాలనీ, మెరుగైన వేతనాలు అందించాలనీ, ఇతర ప్రయోజనాలు కల్పించాలని వారు ప్రధానంగా కోరుతున్నారు. ఉద్యోగుల పది డిమాండ్లలో నాలుగింటిని ఎన్‌హెచ్‌ఎం ఎగ్జిక్యూటివ్ కమిటీ గత నెల 13న ఆమోదించిందని అధికారులు చెబుతుండగా.. నిర్దిష్ట చర్యలేవీ తీసుకోలేదని ఉద్యోగ సంఘం ఆరోపించింది. సమ్మెను కొనసాగించాలన్న యోచన తమకేమీ లేదనీ, అయితే ప్రభుత్వం చర్చలకు అవకాశం కల్పించడం లేదని ఉద్యోగాన్ని కోల్పోయిన హేమంత్ కుమార్ సిన్హా చెప్పారు. కాంట్రాక్ట్ ఆరోగ్య కార్మికుల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని 2023 శాసనసభ ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ హామీ ఇచ్చిందని ఎన్‌హెచ్‌ఎం కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ అమిత్ మిరి గుర్తు చేశారు. ఇది ప్రధాని మోడీ ఇచ్చిన గ్యారంటీ అని కూడా చెప్పారని తెలిపారు.

# వినాయక నిమజ్జనం

# విజయవంతం

నిర్మల్, సెప్టెంబర్ 8(ఎ.ఎం.ఎస్): నిర్మల్ నియోజకవర్గంలో నిన్న రాత్రి వరకు సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. అన్ని శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, గణేష్ కమిటీల సమన్వయంతో నిమజ్జన ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించబడింది. భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్ వంటి సదుపాయాలు కల్పించారు. వినాయకసాగర్‌లో నిమజ్జనం తర్వాత పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. కలెక్టర్ అధికారులు, సిబ్బంది, కమిటీలు, సంస్థలు, మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రవక్త మొహమ్మద్ ( స ) జీవితం బి సందేశం

# సభ పోస్టర్ల ఆవిష్కరణ



ఖమ్మం, సెప్టెంబర్ 8 :) ఈ నెల 20 తేదీన ఖమ్మం నగరం లోని భక్త రామ దాసు కళాక్షేత్రం లో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ ఆధ్వర్యం లో నిర్వహించనున్న భారీ ధార్మిక బహిరంగ సభ పోస్టర్లను మధిర నియోజక వర్గ వ్యాప్తం గా ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మౌలానా షేక్. ముజాహిద్ ఇషాతి, సంఘం తెలంగాణ జనరల్ సెక్రటరి షేక్. మొహమ్మద్ గౌసోదీన్, ఉపాధ్యక్షులు షేక్.హుసేన్ లు మాట్లాడుతూ ఈ సభకు ముఖ్య అతిథులుగా ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్ర రాంపూర్ ఎంపీ మౌలానా ముహిబుల్లా నద్వి , పంజాబ్ షాహి ఇమామ్ మౌలానా మొహమ్మద్ ఉస్మాన్ , జె ఎన్ టీ యూ ప్రొఫెసర్, సూఫీ శాంతి సంఘం వ్యవస్థకులు డాక్టర్ హఫీజుర్ రెహమాన్ హాజరు అవుతున్నారని తెలిపారు. వీరితో పాటు తెలుగు ప్రసంగికులు మౌలానా అబ్దులు వస్తా ఆన్ ,మదర్సా దారుల్ ఉలుమ్ కరస్పాండెంట్ మౌలానా మహమ్మద్ సయిాద్ అహ్మద్ ఖా స్మి , ముఫ్తీ అత్ హర్ ఖా స్మి ( కోదాడ ) లు విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ హాజరై ధార్మిక బహిరంగ సభ ను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆవిష్కరణ కార్యక్రమంలో మధిర మండల అధ్యక్షులు షేక్. గాలిబ్ నాయకులు బాసిత్ అలీ, మహబూబ్ పాషా, అబ్దుల్ రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయునిగా సంతపురి కిషోర్ కుమార్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 08 :** 2025-26 విద్యా సంవత్సరానికి గాను మంచిర్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా సంతపురి కిషోర్ కుమార్ ఎంపిక అయ్యాడు.ఈ సందర్భంగా మంచిర్యాల కలెక్టర్ కార్యాలయంలో మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మరియు డీ ఈ ఓ యాదయ్య కిషోర్ కుమార్ ను సన్మానించి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎన్నికవడం చాలా సంతోషం ఉంది.నా ప్రతిభని గుర్తించి నాకు ఈ అవార్డును అందించిన జిల్లా కలెక్టర్ కి మరియు డీ ఈ ఓ కి ధన్యవాదములు తెలుపుతూ ఉపాధ్యాయునిగా ఇంకా మంచి సేవలు అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడంలో ఎల్లవేళల కృషి చేస్తానని అన్నాడు.

# విద్య బోధన సామాగ్రి ప్రదర్శించిన ఉపాధ్యాయులు



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా** : మర్పల్లి /మండలవిద్యా వనరుల కేంద్రం మర్పల్లి ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాల మర్పల్లి కలాన్ యందు ఎఫ్ ఎల్ ఎన్ టి ఎల్ ఎం మేలా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా విద్యా బోధన సామాగ్రిని తీసుకువచ్చి ప్రదర్శన చేయడం జరిగింది. న్యాయం నిర్ణేత ల ఆధ్వర్యంలో ఉత్తమ బోధనోపకారాలను నిర్ణయించి వారికి మెమొంటాలను సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కె. అంజిలయ్య పట్లూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేదవ్రత్ కల్కోడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య జ్యోసి ప్రసూనా సూర్యప్రకాష్ మరియు వివిధ పాతశాల ల ఉపాధ్యాయులు సీఆర్పీలు పాల్గొన్నారు.

# భాజపా రాష్ట్ర కోశాధికారిగా దేవకి వాసుదేవరావు

# అభినందించిన జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 08 (ప్రజాబలం)** ఖమ్మం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నూతన కమిటీలో ఖమ్మం జిల్లా నాయకుడు దేవకి వాసుదేవరావుకి కీలక బాధ్యతలు లభించాయి. తాజాగా ప్రకటించిన జాబితాలో ఆయనను రాష్ట్ర కోశాధికారిగా నియమిస్తూ పార్టీ అధికారికంగా ప్రకటించింది ఈ జాబితాలో ఖమ్మం జిల్లా నుంచి ఒక్కరికి మాత్రమే అవకాశం దక్కడం ప్రత్యేకతగా నిలిచింది. ఈ సందర్భంగా భాజపా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర నాయకత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ దేవకి వాసుదేవరావును హృదయపూర్వకంగా అభినందించారు ఖమ్మం జిల్లా నాయకుడిగా దేవకి వాసుదేవరావు రాష్ట్రస్థాయి బాధ్యతలు చేపట్టడం పార్టీ బలపడేందుకు తోడ్పడుతుందని భాజపా శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి

## 10న స్థానిక సంస్థల

## తుది ఓటర్ జాబితా ప్రచురణ: కలెక్టర్

మంథని, సెప్టెంబర్ 8): సెప్టెంబర్ 10న స్థానిక సంస్థల తుది ఓటర్ జాబితా ప్రచురణ జరుగుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. సోమవారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల ఓటర్, పోలింగ్ కేంద్రాల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ స్థానిక సంస్థలైన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణకు డ్రాఫ్ట్ ఓటర్ జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను విడుదల చేయడం జరిగిందన్నారు. 650 ఓటర్లకు ఒక పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

# ఆస్ట్రేలియాలో మల్లెపూల పై నిషేధం





న్యూ డిల్లీ సెప్టెంబర్ 8 లమల్లెపూలు తీసుకెళ్లినందుకు మలయాళ నటి నవ్య నాయర్ కు ఆస్ట్రేలియా లోని విమానాశ్రయ అధికారులు ఇటీవల రూ.1.14 లక్షల జరిమానా విధించారు. నిషేధం ఉన్న వస్తువులను తీసుకెళ్తే అక్కడ జరిమానాలు మాత్రమే కాదు, ఒక్కోసారి జైలుశిక్షలు కూడా వేస్తారట. ఈ నేపథ్యంలో మల్లెపూలు తీసుకెళ్తే జరిమానా దేనికి..? అక్కడ మల్లెపూలపై నిషేధం ఎందుకు..? ఇంకా ఏయే వస్తువులపై నిషేధం ఉంది..? అనే అంశాలు చర్చనీయాంశమయ్యాయి.

వీటిపై నిషేధం

ఆస్ట్రేలియాలో నిషేధం ఉన్న వస్తువులు, పదార్థాల విషయానికి వస్తే తాజా పువ్వులు, పండ్లు, కూరగాయలు.. ఎండిన పువ్వులు, పండ్లు, కూరగాయలపై నిషేధం ఉంది. మూలికలు, సుగంధ ద్రవ్యాలు, ముడి గింజలు, విత్తనాలపై కూడా అక్కడి సర్కారు నిషేధం విధించింది. పాల ఉత్పత్తులు, బర్ఫీ, రసమలై, రసగుల్లా, దూద్‌పేడ, గులాబ్ జామున్, మైసూర్ పాక్ లాంటి స్వీట్లపై కూడా నిషేధం ఉన్నది. బియ్యం, టీ, తేనె, ఇంట్లో తయారుచేసిన ఆహారం, పెంపుడు జంతువుల ఆహారం, పక్షులు జంతువుల ఈకలు, ఎముకలు కూడా అక్కడ నిషేధం. అదేవిధంగా చర్మంతో చేసిన జాకెట్లు, బ్యాగులు, దుప్పట్లతోపాటు మూలికలను కూడా ఆస్ట్రేలియాలో అనుమతించరు.

నిబంధనలు ఉల్లంఘిస్తే..

నిషేధ వస్తువుల విషయంలో నిబంధనలను ఉల్లంఘించిన వారిపై ఆస్ట్రేలియా అధికారులు కఠిన చర్యలు తీసుకుంటారు. విదేశీ ప్రయాణికులు నిషేధిత వస్తువులను తీసుకువస్తే వాటిని స్వాధీనం చేసుకున్న వెంటనే ధ్వంసం చేసి, తెచ్చిన ప్రయాణికులకు జరిమానా లేదా జైలుశిక్ష విధిస్తారు. ఒకవేళ అవి తీవ్రమైన ఉల్లంఘనలైతే ప్రయాణికుల వీసాలను సైతం రద్దుచేసే అవకాశం ఉంటుంది.అయితే ఆస్ట్రేలియాకు వెళ్లే ప్రయాణికులు తాము తీసుకువెళ్తున్న ఆహార పదార్థాలు, వస్తువులకు సంబంధించిన వివరాలను ముందుగానే తెలియజేయాల్సి ఉంటుంది. అవి నిషేధిత జాబితాలో ఉంటే విమానాశ్రయం అధికారులు సీజ్ చేస్తారు. కానీ ఎలాంటి జరిమానా విధించరు. అలా కాకుండా దొంగచాటుగానో, తెలియకనో నిషేధిత వస్తువులను తీసుకెళ్తే మాత్రం తగిన పరిణామాలు ఎదుర్కోక తప్పదు.

నిషేధం ఎందుకు..?

ఆస్ట్రేలియా సర్కారు కొన్ని రకాల వస్తువులు, ఆహార పదార్థాలపై నిషేధం విధించడం వెనుక ఒక కారణం ఉంది. వాటి వల్ల పర్యావరణానికి హాని కలుగుతుండటం, ప్రజలకు వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉండటం లాంటి కారణాల నేపథ్యంలో ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇలాంటి నిబంధనలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఈవిధంగా ఆస్ట్రేలియా పాలకులు పర్యావరణ పరిరక్షణకు, ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారు.


# గ్రేటర్ ఎక్సెలెన్సీ అవార్డు పోస్టర్ ఆవిష్కరణ నోముల ప్రకాష్ కు ప్రత్యేక ఆహ్వానం




**సికింద్రాబాద్ : (ప్రజాబలం ప్రతినిధి )** సెప్టెంబర్ 8 సికింద్రాబాద్ శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ నోముల ప్రకాష్ చేతుల మీదుగా గ్రేటర్ హైదరాబాద్ ఎక్సెలెన్సీ అవార్డు (సెప్టెంబర్ 19న జరగబోయే) పోస్టర్ విడుదల చేశారు. ఎఫ్ టీ పి సి ఇండియా తెలంగాణ మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, తెలంగాణ వీడియో డైరెక్టర్ మున్నూరు చందు పోస్టర్ రిలీజ్ అనంతరం నోముల ప్రకాష్‌కు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు.

ఈ నెల జరగబోయే ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అవార్డు కార్యక్రమంలో సినీ, రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా వివిధ సేవా రంగాల్లో ప్రతిభ కనబర్చిన వారికి అవార్డులు అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

# వేములవాడ రాజన్న ఆలయానికి 2.18 కోట్లతో 33/11 కె.వి నూతన సబ్ స్టేషన్ మంజూరు.



NORTHERN POWER DISTRIBUTION COMPANY OF TELANGANA LIMITED
CORPORATE OFFICE : WARANGAL

ABSTRACT

TGNPDCL/WGL – Proposal for erection of 33/11KV Sub-Station at **Vemulawada Temple, Vemulawada (V)** in Vemulawada (M) of Karimnagar Division of Operation Circle Karimnagar - Administrative Approval and Technical Sanction under T&D – Orders issued.

**N.O.O (CE/Projects) Ms.No.392** **Dt.06.09.2025.**

Read the following:-

(1) N.O.O. Cs Ms.No.461, Dt: 07.01.2013.

**ORDER:**

1. It is reported from the field that the consumers of Vemulawada are getting more number of interruptions due to lengthy loaded feeders because of increasing in loads, day to day demand and loads are increasing day by day.
2. In view of the above, it is proposed for erection of 33/11KV Sub-Station at **Vemulawada Temple, Vemulawada (V)** in Vemulawada (M) of Karimnagar Division of Operation Circle Karimnagar with a provision of **1x5.0MVA Power transformer** and **4.00 KM of 33KV line.**
3. After careful consideration, TGNPDCL accords administrative approval and technical Sanction for the above proposal for erection of 33/11KV Sub-Station at **Vemulawada Temple, Vemulawada (V)** in Vemulawada (M) of Karimnagar Division of Operation Circle Karimnagar for an amount of **Rs.2,18,88,000/-** (Rupees Two Crores Eighteen Lakhs Eighty Eight Thousands only).
4. The proposal envisages the following:

| Sl. No. | Name of the proposed 33/11KV sub-station | Mandal | Constituency/ Division/ Circle/ District | Sub station (Nos.) | Proposed 33KV line (KM) | Switch yard and civil (Rs. In Lakhs) | 33KV line (Rs. in Lakhs) | Cost of the Sub-Station (Rs.in Lakhs) |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | Vemulawada Temple, Vemulawada | Vemulawada | Siricilla/ Karimnagar/ Karimnagar/ Karimnagar | 1 | 4.00 | 182.00 | 36.88 | 218.88 |
| | | | | | | | **Total** | **218.88** |

Contd.

**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** దక్షిణ కాశీ యొక్క సిద్ది పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి ఆధునిక విద్యుత్ సౌకర్యాలు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వేములవాడ పట్టణంలో రెండు కోట్ల 18 లక్షల వ్యయంతో 33/11 కె.వి సామర్థ్యం తో నూతన విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

ఈ మేరకు విద్యుత్ సంస్థ సిఎండి వరుణ్ రెడ్డి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సబ్ స్టేషన్ నిర్మాణం వల్ల దేవస్థానంలో లో హైవోల్టేజ్ సమస్యలు లేకుండా ఉండటంతో పాటు పరిసర ప్రాంతాలకు న్యాయమైన విద్యుత్ సరఫరా కల్పించగలుగుతారు.

ఈ సబ్ స్టేషన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సహాయ సహకారాలతో, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిరంతర ప్రయత్నాలతో మంజూరు కావడం జరిగింది.

విద్యుత్ సబ్‌స్టేషన్ మంజూరుకు తమ వంతు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు వేములవాడ పట్టణ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఖమ్మంలో ఆటో, వ్యవసాయ కార్మికుల ధర్నా:

మధిర, సెప్టెంబర్ 8(ఎ.ఎం.ఎస్): ఖమ్మం కలెక్టరేట్ ముందు వ్యవసాయ కార్మికులు, ఆటో కార్మికులు ప్రభుత్వ 6 గ్యారంటీల అమలు కోసం ధర్నా నిర్వహించారు. ముఖ్యంగా, ఆటో, వ్యవసాయ కార్మికులకు రూ. 12,000 తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసనలో కామ్రేడ్ భాగం హేమంత్ రావు, కామ్రేడ్ దండి సురేష్, జమ్ముల జితేందర్ రెడ్డి, కామ్రేడ్ ఎస్కే జానీ మియా, కామ్రేడ్ ఏనుగు గాంధీ, పి ఉపేంద్ర, ఎస్ కే అక్రమ్ తో పాటు పలువురు నాయకులు, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు.



ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని జిల్లాఅదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 83 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ తో పాటు ట్రైనీ కలెక్టర్ హార్ష్ చౌదరి, డి ఆర్ ఓ మంగ్లీ లాల్, ఆర్ డి ఓ వాసు చంద్ర లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. పెన్షన్, వ్యవసాయం, గృహనిర్మాణ శాఖ, భూ సమస్యలు వచ్చాయని, అట్టి ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచ కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

మండల స్పెషల్ అధికారులు గ్రామాలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని, తప్పని సరిగా మండలాలో స్కూల్స్, రేసిడేన్సియల్స్ లో విద్యార్థులకు పెట్టె మధ్యాహ్న బోజనాలను పరిశీలించాలని , డే%శీ% గ్యు ,మలేరియా జ్వరాలు రాకుండా చుసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అధికారులు అందరు సమయ పాలన పాటించాలని , ప్రతి సోమవారము జరిగే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా అధికారులు తప్పని సరిగా హాజరు కావాలని, అత్యవసర పనులపై వెళ్ళే అధికారులు ముందుగా పర్మిషన్ తీసుకోవాలని, అధికారి పర్మిషన్ తీసుకుంటే సెకండ్ లెవల్ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి తప్పక హాజరు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కుబీర్ మండలంలో ప్రశాంతంగా ముగిసిన గణేష్ ఉత్సవాలు .








నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 8 నిర్మల్ జిల్లా కుబీర్ మండల్. ఒకటవ రోజు గణేష్ నిమజ్జనం శోభాయాత్ర.5 వ రోజుల గణేష్ నిమజ్జనం శోభాయాత్ర.7 వ రోజుల గణేష్ నిమజ్జనం శోభాయాత్ర.9 వ రోజుల గణేష్ నిమజ్జనం శోభాయాత్ర. 12 వ రోజుల గణేష్ నిమజ్జనం శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా ముగిసినవి. కుబీర్ మండలంలోని 42 గ్రామపంచాయతీ పరిధిలోని 72 గ్రామాలలో గణేష్ విగ్రహాలు ప్రతిష్టాపన చేశారు . గణేష్ మండపంలో ప్రతిరోజు ఉదయం సాయంత్రం హారతులు నిర్వహించారు.కుబీర్ విఠలేశ్వర్ ఆలయంలో. పల్సి కాశీ విశ్వనాథ్ ఆలయంలో.పార్డి (బి) మునూరు కాపు సంఘం.మాలేగావ్ .నిగ్వ. సిరిపల్లి హెచ్ గ్రామాలలో11 వ రోజుల గణేష్ నిమజ్జనం శోభాయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గణేష్ మండపాల దగ్గర సంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. గణేష్ మండపాల దగ్గర భక్తులు గణనాథునికి దర్శించటానికి వచ్చినప్పుడు భక్తులకు ఇబ్బందులు కలగకుండా. గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరిగినందుకు సహకరించిన అధికారులకు కుబీర్ కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అధికారులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కుబీర్ తాసిల్దార్ శివరాజ్ కు. ఎంపీడీవో సాగర్ రెడ్డి. ఎస్సై కృష్ణారెడ్డి తోపాటు పోలీస్ సిబ్బందికి. గ్రామ కార్యదర్శులకు సన్మానించారు. కుబీర్ మండల కాంగ్రెస్ పార్టీ మండల శాఖ తరపు నుంచి అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కుబీర్ విఠలేశ్వర ఆలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పల్సి కాశీ విశ్వనాథ్ ఆలయం కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుబీర్ ఎస్సై కృష్ణారెడ్డి పోలీస్ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు

# రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కోరారు.




**వికారాబాద్,(ప్రజాబలం ప్రతినిధి )** సెప్టెంబర్ .08.రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కోరారు.

సోమవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని ఛాంబర్లో అదనపు కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగింది.అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు.

జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తంగళ్ళపల్లి కేజీబీవీ లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.

విద్యార్థులకు పాఠాల బోధన.

తరగతి గదులు, కిచెన్ క్షేత్రస్థాయిలో పరిశీలన.

కేజీబీవీ ఆవరణ అంతా శుభ్రం చేయాలని ఆదేశం.



**తంగళ్ళపల్లి, ( ప్రజాబలం),** సోమవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా తంగాలపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ( కేజీబీవీ) లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కిచెన్, వంటగది, స్టోర్ రూమ్, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్వో ప్లాంట్ వినియోగంలో ఉందా, లేదా అని ఆరా తీశారు.

అన్ని తరగతి గదిలో బోధన కొనసాగుతుండగా, క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. సీఈసీ విద్యార్థులకు అర్థశాస్త్రం పాఠాలు బోధించి, పలు ప్రశ్నలు సంధించి, విద్యార్థుల నుండి సమాధానాలు రాబట్టారు. విద్యాలయం ఆవరణలో గడ్డి, ఇతర వ్యర్థాలు వెంటనే తొలగించాలని పంచాయతీ కార్యదర్శి కలెక్టర్ ఆదేశించారు.

## బీసీ ల అభివృద్ధి కల్వకుంట్ల కవిత గారితోనే సాధ్యం

## తెలంగాణ జాగృతిలో చేరిన బీసీ ఉద్యమ నేత కోలా శ్రీనివాస్



**(ద్రాబాద్ సెప్టెంబర్ 8 (ప్రజాబలం న్యూస్)**బీసీల కోసం పోరాటం చేస్తున్న జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేసే పోరాటం అలుపెరుగని పోరాటమని ఎన్ని అడ్డంకులు వచ్చినా పట్టు విడవకుండా గత 19 నెలలుగా బీసీల కోసం 42 శాతం రిజర్వేషన్ అదే విధంగా పూలే విగ్రహం కులగనన ప్రతి విషయంలో కూడా ఎక్కడ కూడా వెను తిరగకుండా పోరాటం చేస్తూ బీసీ లకు రాజ్యాధికారం రావాలని ఆకాంక్షతో ఆమె చేస్తున్న పోరాటం మరువలేనిదని తెలంగాణ రాష్ట్ర పూసల సంఘం.అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర %MBC DNT%. సంగం . తెలంగాణ వాణిజ్య వర్ధక సంఘ రాష్ట్రకన్వీనర్ కోలా శ్రీనివాస్ అన్నారు. గత 30 సంవత్సరాలుగా బీసీల కోసం పోరాటం చేస్తున్న నేను బీసీలకు రాజ్యాధికారం ఇంతవరకు రాలేదు. మా ఎంబిసి సంచార జాతుల కోసం ఇంతవరకు ఎవరు కూడా అసెంబ్లీ శాసన మండలిలో మాకు న్యాయం కలిగే విధంగా ఎవరూ మాట్లాడలేరు కానీ కల్వకుంట్ల కవిత సంచార జాతులకు %ఐచీ% సర్టిఫికెట్లు ఇవ్వాలని శాసనమండలిలో మాట్లాడిన మాటలు నిజంగా మా జీవితాలకు ఒకవెలుగునిస్తుందని ఆశాభావంతో కచ్చితంగా మాలాంటి సంచార జాతుల ఎంబీసీలకు %దీజ% లకు న్యాయం జరుగుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా కవిత చేసే పోరాటానికి పూర్తిగా మద్దతిస్తూ ఈరోజు తెలంగాణ ఉద్యమకారులు అదేవిధంగా మేధావులు కుల సంఘ నాయకులు రాజకీయంగా నాయకులు మీ వెంట మేమున్నామని రావటం నిజంగా సంతోషకరామన్నారు. సామాజిక తెలంగాణ బహుజన తెలంగాణ గా భావించి మేము జాగృతి సంస్థ లో చేరడం జరిగిందని టిలిపారు. మమ్మల్ని గుర్తించి ఉన్నత స్థానం కల్పించినందుకు కవితక్కకి కోలా శ్రీనివాస్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

## భవిష్యత్తులో ముఖ్యమంత్రి మహేష్ కుమార్ గౌడ్

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి



**వరంగల్ సెప్టెంబర్ 8 (ప్రజాబలం న్యూస్)**తెలంగాణ తల్లి సోనియమ్మ ఆశీస్సులతో రాహుల్ గాంధీ నాయకత్వంలో

తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ బాధ్యతలు చేపట్టి ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయనకు వరంగల్ జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజన్న శ్రీహరి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గత ఒక సంవత్సరం కాలంలో మహేష్ కుమార్ గౌడ్ గారు ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషించారని రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను గ్రామ స్థాయి నుంచి మండలాలు, డివిజన్లు, జిల్లాల వరకు విజయవంతంగా చేరవేయడంలో మహేష్ కుమార్ గౌడ్ గారి పాత్ర విశేషంగా నిలిచిందని అన్నారు.రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల ఆశీస్సులు, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆదరణ, జాతీయ నాయకులు మల్లికార్జున్ ఖర్గే గారు, సోనియా గాంధీ , రాహుల్ గాంధీ ఆశీస్సులతో మహేష్ కుమార్ గౌడ్ బడుగు బలహీనవర్గాల ప్రతినిధిగా తెలంగాణ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా నిలవాలని కోరారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ బడుగు బలహీన వర్గాల పక్షాన నిలుస్తుంది. అదే దిశగా "బీసీకి ముఖ్యమంత్రి" అనే నినాదంతో తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు అవకాశం దక్కుతుందని వారు విశ్వాసం వ్యక్తం చేశారు . ఎన్ ఎస్ యు ఐ యూత్ కాంగ్రెస్ లో క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలా పనిచేస్తూ అంచలంచెలుగా ఎదిగిన మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ అధిష్టానం ఆశీర్వాదాలు ఉండాలని రాజనాల శ్రీహరి విజ్ఞప్తి చేశారు.

## జిల్లా ఉత్తమ ఎంఈఓ గా చందా రమేష్ కు

## అవార్డుతో బాధ్యత పెరిగింది అన్న చందా రమేష్



**రాజపేట : సెప్టెంబర్ 8 (ప్రజాబలం న్యూస్ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ మండల విద్యాధికారిగా చందా రమేష్ ఎంపికయ్యారు .ప్రత్యేక ప్రశంసా పత్రం, జ్ఞాపికను అందుకున్నారు. రాజపేట మండల ఎంఈఓ చందా రమేష్ ను సోమవారం పలువురు సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో రాజపేట మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, ఐ ఈ ఆర్ టి, సి ఆర్ పి లు, శాలువాశాలువా, బొకే, ప్రత్యేక జ్ఞాపకతో సత్కరించారు. అందరి సహకారంతోనే అవార్డు దక్కిందని, అవార్డు మరింత బాధ్యతను పెంచిందని, జిల్లా అధికారులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# డాక్టర్స్ సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమం



డాక్టర్స్ సంస్థ ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేకంగా ఐదు కిలోమీటర్ల పరుగు కార్యక్రమం గచ్చిబౌలి స్టేడియంలో తేదీ 7సెప్టెంబర్ ఉదయం 7గంటల నుండి దాదాపు గా అరువందల మంది డాక్టర్ లు మరియు వైద్యవిద్యార్డులు అధికారులు ఇతర పురప్రముఖులు, పాల్గొన్న కార్యక్రమంలో రాష్ట్ర ప్రోహిబిషన్ %ఐ% ఎక్సజ్, టూరిజం మరియు సంస్కృతిక శాఖ మంత్రివర్యులు ముఖ్య అతిధిగా పాల్గొని జండా ఊపి పరుగును ప్రారంభించారు అనంతరం సంస్థ చే ప్రారంభించనున్న ఆప్ గ్లిడా (గ్లోబల్ ఇండియన్ డాక్టర్ ఆలయన్స్) లోగో ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకాన్ని మన రాష్ట్ర ప్రభుత్వం అధికారులు ఉక్కుపాదం మోపి అణిచి వేస్తూన్నాం ఇది యువత భవితకు పెను ప్రమాదమని అన్నారు. ఇలాంటి అవగాహనా కార్యక్రమం డాక్టర్స్ వాళ్ళు నిర్వహించడం చాలా అభినందనీయమని ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామ గ్రామాన నిర్వహించి డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలాలని అందుకు ప్రభుత్వ అధికారులు సిద్ధం గా ఉన్నారని, ప్రతిఒక్కరు దేవుడు ఇచ్చిన జన్మను సార్ధకం చేసుకోవాలి సమాజ హితం కోసం పాటుపడాలని ఇలాంటి కార్యక్రమాలకు తను ముందుండి



సహకరిస్తానని నిర్వాహకులు డాక్టర్ కీర్తి శశి మరియు శివ లను అభినందించారు.డాక్టర్స్ ఆధ్వర్యంలో టియస్ న్యాబ్ మరియు ఈగల్ డిపార్ట్మెంట్ వారి సౌజన్యంతో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా డ్రగ్స్ వాడకం వల్ల డాక్టర్లు, వైద్య విద్యార్థులు మరియు ఇతర పుర ప్రము ఐదు కిలోమీటర్ల మారథాన్ కార్యక్రమంలో పాల్గొన్నారు ఇట్టి కార్యక్రమంలో డాక్టర్లను రక్షించాలి అనే భావనను ప్రోత్సహిస్తూ. డాక్టర్లు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, అలాగే డాక్టర్లపై జరిగే హింసాత్మక చర్యలు మరియు దాడులను ఆపాలని సమాజంలో అవగాహన కల్పించాలనే సదుద్దేశంతో ఇట్టి కార్యక్రమం నిర్వహించినట్లు నిర్వాహకులు డాక్టర్ శ్రీకీర్తి మరియు ఆకుల శివకృష్ణ తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ శ్రీమతి పద్మావతి గారు,నార్కోటిక్స్ బ్యూరో వడ్డే నవీన్ గారు సందీప్ శాండిల్య గారి ఆధ్వర్యంలో నార్కోటిక్స్ బ్యూరో డిపార్ట్మెంట్ అద్భుతంగా పనిచేస్తుందని ఇట్టి కార్యక్రమం లో పాల్గొనందుకు సంతోషం గా ఉందని డ్రగ్స్ వద్దు నవ సమాజమే ముద్దు అని యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు యల్ శ్రీనివాస్ మాట్లాడుతూ యువత సైనికులు గా మారి మాదక ద్రవ్యాల వినియోగం పై యుద్ధం చేయాలని మనం బాగుండదేమే కాదు మన సమాజం కూడా బాగుండాలని అప్పుడే దేశంలో నవసమాజ నిర్మాణం సాధ్యమవుతుంది అన్నారు మరియు కొలను జగ్ జీవన్ రెడ్డి వైస్ చైర్మన్ స్పోర్ట్స్ ఫెడరేషన్ గార్లు మరియు వివిధ ఆసుపత్రులకు సంబందించిన వైద్యులు కూడా అతిధులుగా పాల్గోన్నారు ఐదు కిలోమీటర్లు పరుగు కార్యక్రమం లో పాల్గొన్నవారికి డాక్టర్స్ సంస్థ వారు మెడల్స్ తో పాటు జ్ఞాపికను బహుకరించారు

## శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన గిరి ప్రదక్షిణ

## స్వర్ణగిరి గిరి ప్రదక్షిణలో ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి



**యదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట సెప్టెంబర్ 8 (ప్రజాబలం న్యూస్ ):** పురాణాల ప్రకారం గిరి ప్రదక్షిణ అన్నది ఒక శక్తివంతమైన ఆధ్యాత్మిక సాధన అని ,పాపాలను హరించి మోక్షం సిద్ధిస్తుందని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి అన్నారు. శ్రవణ నక్షత్రం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్వర్ణగిరి పుణ్యక్షేత్రంలో ఐవీఎఫ్ నాయకులు కుక్కుటకు చంద్రశేఖర్ , బిజ్జాల శ్రీనివాస్ , లెంకలపల్లి శ్రీనివాస్ , తాటిపల్లి రవీందర్ తో కలిసి ఆయన గిరిప్రదక్షిణ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య స్వామి మాట్లాడుతూ స్వర్ణగిరి పుణ్యక్షేత్రం భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతోందని అన్నారు. శ్రావణ నక్షత్రం కూడా తోడు కావడంతో ఈ ప్రదక్షిణ మరింత ఆధ్యాత్మిక ముక్తి మార్గానికి దోహదపడుతోందని అన్నారు. ఈ గిరిప్రదక్షిణ లో శ్రీ స్వామివారి వందలాది మంది భక్తులు పాల్గొన్నారు. ఆ దేవదేవున్ని భజిస్తూ.. స్మరిస్తూ... కొనసాగిన ఈ ప్రదక్షిణ ఒక ఆధ్యాత్మిక ప్రవాహంలా కనిపించింది.

# ఖానాపూర్ రెంకోని వాగు వంతెన

# పనులు పూర్తి కాక ప్రజల ఇక్కట్లు

ఖానాపూర్, సెప్టెంబర్ 8(ఎ.ఎం.ఎస్): ఖానాపూర్ పట్టణ శివారులోని రెంకోని వాగుపై చేపట్టిన వంతెన నిర్మాణం పూర్తి కాకపోవడంతో పట్టణ ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రెండు సంవత్సరాల క్రితం ప్రారంభమైన ఈ వంతెన నిర్మాణంలో జాప్యం జరుగుతోంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి వంతెన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

వైరా, సెప్టెంబర్ 8( ఏన్కూర్ మండలంలో సోమవారం జరిగిన రైతు సంఘం సమావేశంలో సీపీఐ నాయకులు జాగర్లమూడి రంజిత్ కుమార్, అమరనేని వీరభద్రమ్, రైతులు పండించిన పత్తి పంటకు క్వింటాకు రూ. 10,075 మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసేందుకు కుట్ర పన్నుతోందని, వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ఆదుకోవాలని వారు కోరారు.

# జీవో 99 రద్దు చేయాలి:

మహబూబాబాద్, సెప్టెంబర్ 8 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మహానాడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. జీవో నెంబర్ 99ను రద్దు చేయాలని ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేసి, రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మాలల సత్తా చాటుతామని జాతీయ కార్యదర్శి ఆశోద భాస్కర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం మాలల పట్ల వివక్ష చూపుతోందని, జీవో 99తో మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తోందని మహబూబాబాద్ నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కందుకూరి వెంకటాద్రి ఆరోపించారు.

## పాఠశాలకు నూతన భవనం నిర్మించాలి

## కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించిన ఆర్. పి.ఐ (ఆథవాలే) నాయకులు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 8:**మందమర్రి పట్టణంలోని 21 వార్డు అంగడి బజార్లో గల మండల ప్రజా పరిషత్ పాఠశాల శిథిలవస్థలో ఉన్నదనీ ఆ భవనం నిర్మించి దాదాపు 50 సంవత్సరాలు గడిచిపోయి శిథిలావస్థకు చేరుకున్నదనీ దాని స్థానంలో నూతన భవనం నిర్మించాలనీ కోరుతూ సోమవారం జిల్లా కేంద్రంలో జరిగిన ప్రజావాణిలో మంచిర్యాల జిల్లా రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆథవాలే) జిల్లా అధ్యక్షుడు ఏం.డి రహమత్ ఖాన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కు వినతి పత్రాన్ని అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ శిథిలమైన భవనంలోనే 61 మంది విద్యార్థులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని చదువుకొంటున్నారన్నారు. భారీ వర్షాల వల్ల ఆ భవనం ఎప్పుడు కూలిపోతుందోనని విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారన్నారు.

విద్యార్థుల భద్రత దృష్ట్యా పాత భవనాన్ని భూస్థాపితం చేసి నూతన భవనం నిర్మించే వరకు వేరే అద్దె భవనంలో విద్యను కొనసాగించేల తక్షణమే చర్యలు చేపట్టాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా( అథవాలే) మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ఎం.డి రహమత్ ఖాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తుందని సెప్టెంబర్ 5వ తారీఖు రోజున ఉపాధ్యాయ దినోత్సవంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన ఉపన్యాసంలో అన్నారని గుర్తు చేశారు. శిథిలమైన పాఠశాల భవనాలను తొలగించి నూతన భవనాలను నిర్మిస్తామని విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని అన్నారని గుర్తు చేశారు. కానీ కేవలం అవి మాటలు వరకే పరిమితమైనయని చేతలల్లో కనబడుటలేదని అన్నారు ఇప్పటికైనా ఆ పాఠశాల భవనంపై పనులను ఏర్పాటు చేయాలని ఆర్పిఐ ( అథవాలే) పార్టీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఇన్చార్జ్ పులిపాక శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి దర్శనాల వెంకటస్వామి జిల్లా నాయకులు గుడికందుల తిరుపతి, ధర్మపురి శ్రీనివాస్, గరిగే వెంకటేశ్వర్లు, ఎండి యాకూబ్, కన్నూరి కృష్ణ, ఎం.డి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ విద్యార్థులకు వెంటనే ప్రభుత్వ భవనాలను నిర్మించాలి.

## విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బిఆర్ఎస్ నేత చల్మెడ.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలం అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు, దౌర్జన్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, జేఎన్టీయూ విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే తీర్చాలని వేములవాడ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ చల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు. అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు ధర్నా, రాస్తారోకో నిర్వహించగా పోలీసులు వారిని అడ్డుకొని విద్యార్థులను వేములవాడ పోలీస్ స్టేషన్ కు తరలించారు. విషయం తెలుసుకున్న చల్మెడ లక్ష్మీ నరసింహారావు అక్కడికి వెళ్లి విద్యార్థులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చెల్మెడ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఐటి, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు ఆధ్వర్యంలో సిరిసిల్లలో జేఎన్టీయూ యూనివర్సిటీ కోసం తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలో 20 ఎకరాల భూమిని కేటాయించి,450 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించడానికి జీవో జారీ చేశామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తరగతి గదులు, హాస్టల్ భవనం, ఉపాధ్యాయుల నియామకంలో విఫలమైందని విమర్శించారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను విస్మరించడం వల్లే వారు సోమవారం రోజున రాస్తారోకోకు దిగారని, పోలీసులు వారిని నిర్బంధించడం సమంజసం కాదని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే నిధులు కేటాయించి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయాలని, విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, నిమ్మ శెట్టి విజయ్, తీగల రవీందర్ గౌడ్, సంతోష్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారి, నీరటి మల్లేశం, తదితర బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుడే మార్గదర్శి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 08** :విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించి మంచి భవిష్యత్తును రూపొందించడంలో ఉపాధ్యాయుడు మార్గదర్శిగా పని చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్(రెవెన్యూ)పి. చంద్రయ్య,జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య లతో కలిసి ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి విద్యార్థి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడంలో ఉపాధ్యాయుడి పాత్ర కీలకమైనదని అన్నారు.ప్రతి మనిషి జీవితంలో ప్రశాంత జీవనం గడిపేందుకు స్థిరాస్తి, ఆర్థిక స్తోమత ఉపయోగపడుతుందని, ఇవేమీ లేకుండా ఉన్నత విద్య కలిగి ఉంటే అన్నింటిని సంపాదించుకోవచ్చుని, ప్రశాంతంగా జీవించవచ్చని తెలిపారు.తెలంగాణ ఉపాధి కల్పనకు ప్రాధాన్యత అందించే రాష్ట్రమని,అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి విద్యలలో నైపుణ్యతను అందించి ఆర్థికంగా స్థిరపడేందుకు తోడ్పాటు అందించడం జరుగుతుందని తెలిపారు.2047 నాటికి తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దేశంలోనే ముందంజలో ఉండే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని, కఠోర శ్రమ,క్రమశిక్షణ, ఏకాగ్రతతో పని చేయడం ద్వారా ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు అని తెలిపారు. ప్రస్తుత విద్యా విధానంలో మరిన్ని మార్పులు తీసుకువచ్చి అధునాతన సాంకేతికత వైపుగా విద్యార్థులను ముందుకు తీసుకువెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.ఉపాధ్యాయులు తమ వృత్తిలో 30 నుండి 35 సంవత్సరాలు విధులు నిర్వహిస్తూ ఒక పూర్తి తరాన్ని చూస్తారని,పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు తల్లిదండ్రుల స్థానంలో వ్యవహరించి వారి భవిష్యత్తుకు కృషి చేయాలని తెలిపారు.విద్యార్థులు నేర్చుకునే విద్య సక్రమంగా ఉన్నట్లయితే సమాజం, రాష్ట్రం,దేశం అభివృద్ధి చెందుతుందని,ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించినట్లయితే వారి ఎదుగుదలతో ప్రభుత్వ వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలు కలిగిన మెనూ అమలు చేస్తూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తుందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ విద్యా సంవత్సరం దాదాపు 6 వేల మంది విద్యార్థులు అదనంగా చేరారని,బడిబాట కార్యక్రమం నిర్వహించడం ద్వారా బడి మానివేసిన పిల్లలు,బడి బయటి పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ముఖ గుర్తింపుతో హాజరు తీసుకోవడంతో ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థుల హాజరు సక్రమంగా జరుగుతుందని తెలిపారు.అనంతరం రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని సన్మానించి, జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన 71 మంది ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తి మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం.



**చందుర్తి, ( ప్రజాబలం),** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల పరిధిలో ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు ఎంపిక చేయబడినారు. ఈ కార్యక్రమానికి ఎం ఆర్ సి చందుర్తి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 8, 2025 న నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చందుర్తి మండల తాసిల్దార్ సిహెచ్. శ్రీనివాస్, చందుర్తి మండల ఎంపీడీవో ఎల్. రాధ, హాజరై ఉపాధ్యాయులను అభినందించారు. చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ సభ అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా తాసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ గురువులు చక్కగా బోధించడం వల్లనే నేను ఈరోజు ఈ స్థాయిలో తాసిల్దారుగా ఉన్నాను. ఆనాడు గురువులు సరిగా బోధించకపోతే నేను ఈ స్థాయిలో ఉండేవాడిని కానేమో, నేను కరీంనగర్ లోనే ఒక పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేశాను. అప్పటినుండి ఇప్పటివరకు విద్యారంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. ఆ మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు. ఉపాధ్యాయులంతా నిత్య విద్యార్థుల అప్డేట్ అవుతూ ముందుకు సాగుతున్నందువల్లే మన చందుర్తి మండలం జిల్లాలో ఒక మంచి స్థానంలో నిలుస్తుంది అని అన్నారు.

అలాగే ఎంపీడీవో రాధా మాట్లాడుతూ చందుర్తి మండలం విద్యారంగంలో జిల్లాలోనే ఉత్తమంగా నిలుస్తుంది. ఇటీవల స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మండల విద్యాధికారి ఉత్తమ మండల విద్యాధికారిగా ప్రశంస పత్రం అందజేయడం దీనికి నిదర్శనం. నేను కూడా గత కొద్ది రోజులుగా పాఠశాలలను సందర్శిస్తున్నాను. అక్కడ వసతులు గాని, బోధన గాని, పిల్లల అభివృద్ధి గాని అన్ని చక్కగా ఉన్నాయి. పిల్లలు ఎంతో బాగా చదువుతున్నారు. అన్ని వృత్తుల్లో కెల్లా గొప్పది ఉపాధ్యాయ వృత్తి. ఉపాధ్యాయులు ఎవరినైనా తయారు చేయగలిగే శక్తి కలవారు. ఇదేవిధంగా అంకితభావంతో పనిచేస్తూ మండల స్థాయిలో అవార్డు అందుకున్న వారు రాబోయే సంవత్సరాల్లో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తింపు పొందాలని, ఈ గొప్ప కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి, గురువులను సన్మానించుకునే అవకాశం ఇవ్వడం నాకు ఎంతో ఆనందంగా ఉంది అని అన్నారు.

ఈ కార్యక్రమానికి మండలంలోని మూడు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు. చందుర్తి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు లచ్చిరెడ్డి, మూడపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మల్లేశం, సనుగుల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణ, జూరీ సభ్యులు ప్రతి పాఠశాల నుండి కృషి, బోధన, విద్యార్థుల అభివృద్ధి, పాఠశాల శ్రేయస్సులో సేవలను పరిగణలోకి తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఏ.ప్రతిభ, ఎస్ ఎ ఫిజిక్స్ జెడ్ పి హెచ్ ఎస్ చందుర్తి, కే. జనార్ధన్, ఎస్ ఏ సోషల్ జడ్పీహెచ్ఎస్ లింగంపేట, ఏ. లింగయ్య, ఎస్ ఏ తెలుగు జెడ్ పి హెచ్ ఎస్ లింగంపేట, జి. రవీందర్ ఎస్ ఏ హిందీ జడ్పీహెచ్ఎస్ మల్యాల, పి. సావిత్రి ఎస్ ఎ మ్యాథ్స్ జడ్పీహెచ్ఎస్ మర్రిగడ్డ, జి. ప్రకాష్ ఎస్ ఏ మ్యాథ్స్ జడ్పీహెచ్ఎస్ మూడపల్లి, బాల్రెడ్డి ఎస్ ఏ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ నర్సింగాపూర్, పి.లక్ష్మీనారాయణ ఎస్సే ఫిజిక్స్ జెడ్పిహెచ్ఎస్ ఎనుగంటి. జి.మల్లారెడ్డి ఎస్ ఏ ఇంగ్లీష్ జెడ్ పి హెచ్ ఎస్ సనుగుల, జి.శైలజ కుమారి ఎస్ ఎస్ సోషల్ జడ్పీహెచ్ఎస్ బండపల్లి, ఏ. గోవర్ధన్ ఎస్ఏ బయాలజీ జడ్పీహెచ్ఎస్ జోగాపూర్, ఎస్. జలంధర్ రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం, ఎంపీపీ ఎస్ నర్సింగాపూర్, డి. భాను ప్రసాద్ ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ బండపల్లి, వై.శ్రీలత ఎస్జిటి ఎంపీపీ ఎస్ ముడపల్లి, జై. మమత ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ రామారావు పల్లి, టి. శ్రీనివాస్ ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ కిష్టంపేట, ఏ. రజిత ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ ఎస్ సి కాలనీ లింగంపేట, వి భార్గవి ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ ఎస్ సి కాలనీ మర్రిగడ్డ, కే. లింగయ్య ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ కొత్తపేట, కె. రేవతి ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ ఎస్ సి కాలనీ నర్సింగాపూర్, పి. శ్రీనివాసచారి ఎస్ జి టి, ఎంపీపీ ఎస్ అనంతపల్లి, ఈ అవార్డులు ఉపాధ్యాయుల కృషిని గౌరవిస్తూ, మరింత ప్రేరణ కలిగించాలని నిలుస్తాయని ఉపాధ్యాయుల పేర్కొన్నారు.

## జూబ్లీహిల్స్ లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయండి.. మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 08:** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో ఎర్రగడ్డ సంషీర్ ఫంక్షన్ హాల్లో బిఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని గత కేసిఆర్ పరిపాలనలో జరిగిన అభివృద్ధి సంక్షేమం ప్రజలకు గుర్తు చేస్తూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం లో జరుగుతున్న విధ్వంసాన్ని వివరిస్తూ ముందుకు వెళ్లాలని ఇప్పటికే ప్రజలు కేసీఆర్ నాయకత్వంలో మళ్లీ తెలంగాణ పూర్వవైభవం రావాలన్న ఆశతో ఉన్నారని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా లేని పథకం కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ అన్ని పండుగలకు ప్రోత్సాహకాలు అందించారు అని ఆయన అన్నారు.అబద్ధాలు చెప్పి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ చెప్పిన ఒక్క హామీ నెరవేర్చలేదు అని ఎద్దేవా చేశారు.ఇవన్నీ కూడా ప్రజల కు వివరించాలి అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి బి ఆర్ ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ లు ముద్దం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్,జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరీ శ్రీహరి,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్,మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు,తూము శ్రవణ్ కుమార్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్, షరీఫ్ బాయ్, కేపీహెచ్ డివిజన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బావిలో దూకి యువకుని మృతి





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 08 :** మంచిర్యాల లోని లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామ శివారులో వ్యవసాయ బావిలో దూకి దండేపల్లి మండలం కొర్విచెల్మ గ్రామానికి చెందిన వేనంక వినాయి బాబు(26) అనే యువకుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. మృతుడు తన స్వగ్రామం కొర్విచెల్మ లో ఒక అమ్మాయిని ప్రేమించాడు.తను ప్రేమించిన అమ్మాయి నిన్న చనిపోయింది.తను ప్రేమించిన అమ్మాయి చనిపోవడం తట్టుకోలేక ఆత్మహత్య చేసుకొని చనిపోయాడు.మృతుని తల్లి వేనంక రాజవ్వ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందని లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

# గత పది సంవత్సరాలుగా కొరత లేని యూరియా, కాంగ్రెస్ పాలనలో ఎందుకు కొరత ఏర్పడింది.

**రైతు వ్యతిరేక పార్టీ కాంగ్రెస్ పార్టీ, రైతుల పట్ల వారికి విలువలేదు.**
**యూరియా విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య మాటల్లో తేడాలు.**
**రుద్రంగి నుండే మొదలైంది యూరియా కొరత అనేది.**



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ లో కోపరేటివ్ సొసైటీలో ఉన్న రైతులకు బిఆర్ఎస్ నాయకులు అండగా ఉంటే, 8 మంది బిఆర్ఎస్ నాయకుల పై కేసులు పెట్టడం ఏమిటి అని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా లోనే ఎక్కువగా యూరియా కొరత సిరిసిల్ల జిల్లాలోనే ఉంది అని సోమవారం రోజు వేములవాడ పట్టణంలోని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు పత్రికా సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై తీవ్రంగా ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతము రాజన్న సిరిసిల్ల జిల్లాలో 6000 మెట్రిక్ట్ టన్నుల యూరియా సరఫరా చేసేది ఉందని, రైతులు యూరియా కోసం అడిగితే కేసులు పెడుతున్నారని, రైతులపై కేసులు పెట్టకుండా చూసుకోవలసిన బాధ్యత ఎమ్మెల్యేది కాదా అని ప్రశ్నించారు. గడచిన 21 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసిందో సమాధానం చెప్పాలన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో సేకరించిన భూమిలో మీరు అభివృద్ధి చేస్తారా అని ప్రశ్నించారు. వచ్చేది సమ్మక్క జాతర ఉంది. అలాంటిది దసరా తర్వాత గుడి అభివృద్ధి చేస్తామని అంటున్నారు. ఇన్నాళ్లు లేని తొందరగా ఇప్పుడు ఎందుకు. వ్యాపారస్తులకు ఇబ్బంది అవుతుంది కాబట్టి ఫిబ్రవరి తర్వాత ఆలయ అభివృద్ధి పనులు మొదలు పెట్టాలని అని అన్నారు.

కాలేశ్వరం ప్రాజెక్టు అంటే కాంగ్రెస్ వారికి తెలియడం లేదు అని ఆయన ఎద్దేవా చేశారు.

లక్ష కోట్ల అవినీతి అంటున్నారు అంటే మీకు అవగాహన లేదు అని అర్థమవుతుందన్నారు.

కోట్ల రూపాయలతో వేములవాడ రాజన్న ఆలయం ముందు నుండి మూల వాగు వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమాలు చేపడుతున్నారు. ఇదంతా బాగానే ఉంది కానీ, రెండవ వంతెన పూర్తయితే తప్ప మీరు చేసిన పనికి ఫలితం లేకుండా పోతుంది అన్నారు. ముందుగా ఆ రెండో వంతెన నిర్మాణం పూర్తి చేయాలని, ఎప్పుడేమి చేయాలో మీకు తెలుసు కదా, ఈ విషయం తెలియకపోవడం దురదృష్టకరమన్నారు.

మేము అటు, ఇటు తిరిగి మాట్లాడలేదు, దుకాణం, ఇల్లు ఖాళీ చేసే వరకు ఒక గంట టైం ఇవ్వండి ప్రభుత్వం, నిర్వాసితుల పట్ల రెండు మాసాల నుండి కక్షపూరితంగా వ్యవహరించిన తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించి ఎండగట్టామని తెలిపారు.

రాజన్న ఆలయాన్ని విజయదశకి మూసివేస్తున్నారని అధికారులే అధికారికంగా చెబుతున్నారని పేర్కొన్నారు.

రాబోయేది సమ్మక్క, సారలమ్మ జాతర తెలంగాణ కుంభమేళగా పిలువబడే సమ్మక్క, సారలమ్మ జాతరకు వెళ్లే భక్తులు స్వామివారిని దర్శించుకునే ఆనవాయితీ అనాదికాలంగా ఉంది.

రెండు సంవత్సరాలకు ఒక మారు జరిగే ఈ వేడుకకు ముందుగా రాజన్నను కోటి మందికి పైగా భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉండగా ఆ భక్తులకు స్వామివారి దర్శనాన్ని కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

వేములవాడ రాజన్నను దర్శించుకునేందుకు వచ్చే భక్తుల మీద ఆధారపడి 5000 కుటుంబాలు ఉన్నాయని, సమ్మక్క భక్తులకు దర్శనం కల్పించడం ద్వారా వారికి కొంతమేరైనా ఉపాధి కల్పించిన వారు అవుతారని పేర్కొన్నారు.

ఎప్పుడు మొదలు పెట్టి ఎప్పుడు పూర్తవుతుందో తెలియని ఆలయ అభివృద్ధిపై చిరు వ్యాపారుల, వ్యాపారం పై ఇప్పటికే పెద్ద పిడుగు పడినట్లు అయింది అన్నారు.

కచ్చితంగా సమ్మక్క భక్తులకు దర్శనం కల్పించడంతోపాటు, రోజు కనీసం 1000 మంది కైనా దర్శనం కల్పించే విధంగా ఏర్పాటు చేస్తే వారి ఉపాధి దెబ్బ తినకుండా ఉంటుందని ఆయన సూచించారు.

భీమేశ్వరాలయంలో మూడు కోట్ల పైగా రూపాయలతో భక్తులకు చేస్తున్న ఏర్పాట్ల పనుల కంటే, శిలాఫలకాల మీద శ్రద్ధ ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తున్నదని ఆయన అన్నారు.

ఏర్పాట్లు పనులు పూర్తికాకముందే భక్తుల కనీస వసతి సౌకర్యాలు కూడా కల్పించక ముందే, ఎందుకంత తొందరపాటు తనం అని ఎద్దేవా చేశారు.

ఇటీవల రాజన్న ఆలయంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్లో మీరు చూపించిన ఆలయ అభివృద్ధి చిత్రాలు, ఎందుకు బహిర్గతంగా విడుదల చేయడం లేదు అని, బహిరంగ ప్రజెంటేషన్ ఇచ్చిన తర్వాత మీడియాకు ఇవ్వడానికి ఎందుకు జంకుతున్నారు, ఎందుకు అంత రహస్యంగా దాచి పెడుతున్నారని ఆయన ప్రశ్నించారు.

మీరు ఎన్ని దశల్లో పనులు పూర్తి చేస్తారు, ఆలయ అభివృద్ధి నిర్మాణానికి కాల పరిమితి ఎంత, మీకు వచ్చే నిధుల వివరాలు ఎలా, ఏమైనా ముగిసిన ఆర్థిక బడ్జెట్ నిధులు కూడా ఇంకా ఉన్నాయని చెప్తూ ఉంటే మీ తీరు చూసి అధికారులు నవ్వుకుంటున్నారు అన్నారు.

అసలు వేములవాడ అభివృద్ధి జరగలేదని చెప్తున్నా మీ తీరు, కండ్లు లేని కబోది మాట్లాడినట్లుగా ఉంది అని అన్నారు.

మీరు విస్తరించబోయే ఆలయం భూ సేకరణ గత మా ప్రభుత్వమే సేకరించిన విషయం, మీకు తెలియక పోయిన ప్రజలకు తెలుసు అని, దాచి పెట్టాలంటే అది దాగే అంశం కాదు అని అన్నారు.

గతంలో మా ప్రభుత్వ హయాంలో ఆలయ అభివృద్ధి నమూనాలను ఛాయాచిత్రాలుగా చేసి మేము ముందుగానే మీడియా ముందు ప్రవేశపెట్టాం, మీరెందుకు దాచి పెడుతున్నారు అని ప్రశ్నించారు.

ఇక యూరియా కోసం రైతుల అవస్థలు పడుతుంటే మీ దృష్టి వారికి సమకూర్చాల్సింది పోయి ఇలా కేసులు పెట్టాలని మాత్రమే ఆలోచిస్తూ వేధిస్తున్నారని ప్రజలకు తెలిసిపోయింది అన్నారు.

రుద్రంగిలో మాట్లాడితే తెల్లవారి కౌంటర్ నిల్చని ఉండలేక చెప్పులు లైన్లో పెట్టుకుంటే, దానికి కౌంటర్, గంటల తరబడి నిలబడుతున్నారని కనీసం నీళ్లు ఇస్తే కేసులు పెడుతున్నారని అన్నారు.

రైతులను బెదిరించడం, సారీ చెప్పించడం,ప్రశ్నించిన వారిపై కేసులు పెట్టడం, ఇదేనా ఇందిరమ్మ రాజ్య పరిపాలన అంటే అని ఆయన ఎద్దేవా చేశారు.

కాలేశ్వరం ఫ్లెక్సీలు గ్రామాలలో కడితే కూడా బెదిరింపులే అని ఆయన మండిపడ్డారు.

అవును నిజంగా కాళేశ్వరం కట్టాం, మెట్ట ప్రాంతమైన సిరిసిల్ల జిల్లాను సస్యశ్యామల చేసాం ఇది నిజం కాదా అని ప్రశ్నించారు.

మేము కట్టిన మల్కపేట రిజర్వాయర్ లోకి నీటిని నింపడం చేతగాని నాయకులు, కూలిపోయిందని మీరు చేస్తున్న ప్రచారం ప్రజలకు తెలిసి నవ్వుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు.

ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పొలాస నరేందర్, వాసాల శ్రీనివాస్, నిమ్మ శెట్టి విజయ్, నీరటి మల్లేశం, సందీప్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# మిడ్ మానేరు భూ నిర్వాసితులకు మేలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం.

**అర్హులందరికీ ఇందిర ఇండ్లు మంజూరు చేస్తాం.**
**నాలుగు విడతల్లో ఐదు లక్షల సాయం అందిస్తాం.**
**ఇప్పటి వరకు 2889 ఇండ్లు మంజూరు చేసాం.**
**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులకు కలెక్టర్ తో కలిసి ప్రత్యేక ప్యాకేజీ కింద ఇందిరమ్మ ఇండ్ల పట్టాల పంపిణీ చేసిన విప్.**

**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మిడ్ మానేరు ప్రాజెక్టు భూ నిర్వాసితులకు మేలు చేయాలనేదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ ఫంక్షన్ హాల్లో మిడ్ మానేరు ప్రాజెక్టు నిర్వాసితులు 1550 మందికి ప్రత్యేక ప్యాకేజీ కింద ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను ఆదివారం రోజున పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝ హాజరయ్యారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.





# సమస్యల వలయంలో రత్నపేట గ్రామం.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రజల విజ్ఞప్తి.



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నపేట గ్రామంలో అనేక సమస్యల తో కొట్టుమిట్టాడుతుంది. గ్రామంలో నెలకొన్న సిమెంట్ రోడ్ల డ్యామేజ్ గాని, రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలను తీయడంలో గాని, గ్రామ మధ్యలో వెళ్లే రహదారికి ఇరువైపులా గ్రామస్తులు ఎవరికి వారు ఇష్టానుసారంగా కట్టెలు, మరియు కంకర రాళ్లు ఉన్న తీసివేయడంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలాంటి పనులు చేపట్టడం లేదు.

మరి కొద్ది రోజుల్లో బతుకమ్మ, దసరా పండుగలు వస్తున్న నేపథ్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికైనా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ స్పందించి, రత్న పేట గ్రామ కార్యదర్శిని మార్చాలని, అలాగే పలు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని, రత్నంపేట గ్రామ ప్రజల పక్షాన పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ కు గజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

# జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు ప్రారంభం

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి







**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 8** జమ్మికుంట మండల స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడలు సోమవారం రోజున ఉత్సాహంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిస్టిక్ ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ వేణుగోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడలతో అనేక ప్రయోజనాలు ఉంటాయని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎంఈఓ హేమలత ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. మండలంలోని వివిధ పాఠశాల నుండి బాలికలు అండర్ 14 , 17 విభాగాలలో కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్ క్రీడలలో పాల్గొన్నారు. గెలుపొందిన జట్లను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్టు మండల ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ శ్రీలత తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీ శ్రీనివాస్, ప్రేమలత, వివిధ పాఠశాల పి టి లు పాల్గొన్నారు.

# జేఎన్టీయూ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండించిన బిజెపి.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** వేములవాడ అర్బన్ మండలం జేఎన్టీయూ విద్యార్థులు సిరిసిల్ల- కరీంనగర్ ప్రధాన రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించడంతో జెఎన్టియు విద్యార్థి నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని వేములవాడ బిజెపి పట్టణ శాఖ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ అగ్రహారం డిగ్రీ కాలేజీలో కేవలం 500 వందల నుంచి 600 మంది విద్యార్థులకు మాత్రమే వసతులు ఉంటే, జై ఎన్ టి యు విద్యార్థుల్ని ఇదే డిగ్రీ కాలేజీలో కొనసాగించడం శోచనీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే జేఎన్టీయూ కేటాయించిన భూమిలో శాశ్వత ప్రాతిపదికన కాలేజీ భవనాలను నిర్మించి విద్యార్థులకు తగిన వసతులు కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బిజెపి నాయకుడు రేగుల మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే విద్యార్థులకు వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంటి మహేష్, అనిల్, రంజిత్ పాల్గొన్నారు.

# సమస్యల వలయంలో రత్నపేట గ్రామం.

## గ్రామ సమస్యలు పరిష్కరించాలని ప్రజల విజ్ఞప్తి.



**బోయినపల్లి, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండలం రత్నపేట గ్రామంలో అనేక సమస్యల తో కొట్టుమిట్టాడుతుంది. గ్రామంలో నెలకొన్న సిమెంట్ రోడ్ల డ్యామేజ్ గాని, రోడ్డు కిరువైపులా పిచ్చి మొక్కలను తీయడంలో గాని, గ్రామ మధ్యలో వెళ్లే రహదారికి ఇరువైపులా గ్రామస్తులు ఎవరికి వారు ఇష్టానుసారంగా కట్టెలు, మరియు కంకర రాళ్లు ఉన్న తీసివేయడంలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలాంటి పనులు చేపట్టడం లేదు.

మరి కొద్ది రోజుల్లో బతుకమ్మ, దసరా పండుగలు వస్తున్న నేపథ్యంలో గ్రామంలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ఇప్పటికైనా రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ స్పందించి, రత్న పేట గ్రామ కార్యదర్శిని మార్చాలని, అలాగే పలు గ్రామాలలో నెలకొన్న సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించాలని, రత్నంపేట గ్రామ ప్రజల పక్షాన పత్రిక ముఖంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్ కు గజాల శ్రీధర్ విజ్ఞప్తి చేయడం జరిగింది.

## తప్పుల తడక 99 జి.వో.ను వెంటనే రద్దు చేయాలి

### తెలంగాణ శాసనసభ స్పీకర్ కు వినతి పత్రం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 8 ( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** జాతీయ మాలమానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులుకే. అనంతరాములు .జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్,వికారాబాద్ జిల్లా కేంద్రంలో జాతీయ మాల మానాడు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు జీవో నెంబర్ 99 రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం తో మాట్లాడి మాల సామజిక వర్గానికి న్యాయం చేయాలనీ కోరడం జరిగింది అనిచి వేస్తున్న తీరు జీవో 99 కు తీసుకువచ్చి మాల విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఎస్సీ వర్గీకరణ జీవో 99 లో రద్దు చేయాలని ఎస్సీ,మాల, దాని అనుబంద కులాలమైన మేము ఎస్సి, సి, లలో మెరుగైన ప్రయోజనం పొందిన కులం మంటూ జస్టిస్ షమీం అక్తర్ రిపోర్ట్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ.సి, వర్గీకరణ చేపట్టి మమ్మల్ని ఎస్సి. సి. కేటగిరిలో 3-లో 26 కులాలుగా పొందుపరిచారు వాస్తవానికి సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం జనాభా లెక్క ప్రకారం శాస్త్రీయంగా ఆధారాలతో వర్గీకరణ జరగాలి. ఇవి ఏమీ లేకుండా ఏకపక్షంగా వర్గీకరణ చేయడం జరిగింది ఎస్సీ వర్గీకరణ ప్రకారం3 గ్రూపులుగా ఎస్సీ 1 గ్రూపుకు -15 కులాలు కేటాయించి1%( ఒక శాతం) రిజర్వేషన్ను ఎస్సీ 2 గ్రూపుకు -18 కులాలు( మాదిగ9% కేటాయించి) ఎస్సీ గ్రూపుకు -3( మాల)కు 26 కేటాయించి5% రిజర్వేషన్ కేటాయించినారు ఈ అశాస్త్రీయమైన వర్గీకరణ వలన మాలలు తీవ్రంగా నష్టపోయారు

ఏప్రిల్ -14,2025న గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవో నెంబర్. 99 ఎస్సీలలో రోస్టర్ విధానం ఉత్తర్వులు జారీ చేశారు దాని ప్రకారం గతంలో రోస్టర్ పాయింట్లలో16 ఉన్న మాలలు ప్రస్తుతం22( మహిళ ) పాయింట్ కు మారడం అది కూడా మహిళ కావడంతో మాలలకు తీవ్రంగా ఇంజనీరింగ్, మెడికల్, పి, హెచ్, డి, ఇతర సీట్లలో అన్యాయం జరుగుతున్నది అట్టి రోస్టర్ విధానాన్ని 99 జీవోను రద్దు పరచి మాలలకు న్యాయం చేయాలని నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరిగింది అందుకుగాను ఈరోజు వికారాబాద్ జిల్లా కేంద్రం లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు వినతి పత్రం ఇవ్వడం జరిగింది

ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.అనంత రాములు జిల్లా మాలమహానాడు అధ్యక్షులు చౌడాపూర్ వెంకటేష్ జిల్లా అధికార ప్రతినిధి . రాములు జిల్లా కోశాధికారి బి. రత్నం సలహాదారులు వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 :** ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు లతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. తెలంగాణ ఎరుకల ప్రజా సమితి జిల్లా అధ్యక్షుడు ఉండ్రాల ఎల్లయ్య తన దరఖాస్తులో జిల్లాలో ఎస్.సి., ఎస్.టి. మానిటరింగ్ కమిటీ వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.మంచిర్యాల పట్టణానికి చెందిన చకినారపు సావిత్రి తాను నర్సింగ్ శిక్షణ పూర్తి చేసుకుని కులాంతర వివాహం చేసుకున్నానని, కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, చెన్నూరు పట్టణంలోని శిశు మందిర్ వాడలో గల అంగన్వాడి లో అవకాశం ఉన్నందున తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూరు మండలం వెంకంపేట గ్రామానికి చెందిన బి.సమ్మయ్య తన కూతురుకు రెబ్బెన గురుకులంలో సీటు వచ్చిందని,నిరుపేద కుటుంబం అయిన తమకు ఆర్థిక స్తోమత లేనందున మంచిర్యాల జిల్లాకు బదిలీ చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు.బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తీకి చెందిన ఎంజాల కుమార్ మండలంలోని తాళ్ల గురుజాల శివారులో గల ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకునే ప్రయత్నం చేస్తున్నారని,ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.హాజీపూర్ మండలం గడ్ పూర్ గ్రామానికి చెందిన సోగల చందు తన కుమారుడు కోటపల్లి మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ పాఠశాలలో చదువుతున్నాడని, రాకపోకలకు ఆర్థిక స్తోమత లేదని,తన కుమారుడికి హాజీపూర్ మండలం ముల్కల్ల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలకు బదిలీ చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.జన్నారం మండలం మురిమడుగు గ్రామానికి చెందిన సంధ్య వేణి నడిపి రాజం తాను కొనుగోలు చేసిన పట్టా భూమి ఆన్ లైన్ లో నిషేధిత భూమి జాబితాలో చూపిస్తుందని,తొలగించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.మంచిర్యాల పట్టణంలోని సూర్య నగర్ కు చెందిన ఆసంపల్లి చంద్రకళ తాను తన భర్త ఇద్దరు దివ్యాంగులమని,ఎలాంటి ఉపాధి ఆధారము లేదని, నిరుపేద అయిన తమకు రెండు పడక గదుల ఇండ్లలో అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం ప్రభుత్వ ఆధ్వర్యంలో హెచ్.ఐ.వి. ఎయిడ్స్ పై రాష్ట్రస్థాయిలో నిర్వహించిన రెడ్ మిషన్ క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో పలు విభాగాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఈవో.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వేములవాడ నందు భీమేశ్వర సదన్ లోని వసతి గృహాలను రాజన్న ఆలయ ఈవో రమాదేవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల పరిస్థితిని పరిశీలించి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని ఆలయ సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే భీమేశ్వర్ ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి ఉద్యోగులు అందరూ సహకరించాలని ఆమె సూచించారు. ఈ తనిఖీల్లో ఆలయ ఈ ఈ రాజేష్, డి ఈ రఘునందన్, ఆలయ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, మరియు ఇతర ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్ సీ డీ ప్రోగ్రాంలో ఆన్ లైన్ పనులు ఏఎన్ఎంలతో చేయించొద్దు

### పి.హెచ్.సి హెచ్.వి శోభ కి వినతి పత్రం

### సిఐటియు జిల్లా కార్యదర్శి దుంపల రంజిత్ కూమార్




**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గ రిపోర్టర్ సెప్టెంబర్ 08 :** యునైటెడ్ మెడికల్ %డ% హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం రోజున లక్షెట్టిపేట మండలం వెంకట్రావుపేట పీహెచ్సీ నందు ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలని పి.హెచ్.సి హెచ్.వి శోభ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ సిఐటియు జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం(ఎన్ సీ డి)ప్రోగ్రాం లో ఎ ఎన్ ఎమ్ లతో స్క్రీనింగ్ టెస్టతో పాటు ఆఫ్ లైన్లో రిపోర్టులో తయారు చేయాలన్నారు.మేము అదేవిధంగా చేయడం జరిగింది.కానీ మమ్ములను మరల ఇప్పుడు ఆఫ్ లైన్ తో పాటు ఆన్ లైన్ కూడా మమ్ముల్ని చేయాలని ఒత్తిడి చేస్తున్నారు.నిజానికి ఆన్ లైన్ చేసే పని మాది కాదు.కావున తమరు మాయందు దయచేసి అట్టి అన్ లైన్ పని మరి ఎవరితో అయినా చేయించుకోగలరని మనవి. ఇప్పటికి చాలా యాప్స్ ఉండటం కారణంగా మేము తీవ్ర ఒత్తిడికి గురై అనేక మానసిక రుగ్మతలకు గురవుతున్నాము.బీ.పి.

సూగర్ స్పాండిలైటిస్ లాంటి అనేక వ్యాధులతో మేము ప్రస్తుతం సతమతమవుతున్నాము.రోజుకు 10 నుండి 12 గంటల పాటు పనిచేయలసి వస్తుంది. ఒకవైపు ఫీల్డ్ వర్కో పాటు మరొక వైపు అన్ లైన్ వర్కులు చేయలేకపోతున్నాము.కావున తమరు ఇట్టి విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి మమ్ములను ఎన్ సి డి ప్రోగ్రాం నందు ఆన్ లైన్ వర్క్ నుండి మినహాయించగలరని తమరికి విన్నవించుకుంటున్నాము. అదేవిధంగా మా సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 15న జిల్లా డిఎం%డ% హెచ్ఓ ఆఫీస్ కి వెళ్తున్నామని తెలియజేస్తున్నాము.కావున తమరు మాయందు దయచేసి పై అధికారులకు మా సమస్యలను తెలియపరచి మా సమస్యలు పరిష్కరించగలరని కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో కనకారపు అశోక్ సిఐటియు మాజీ నాయకులు,ఏఎన్ఎంలు విజయ కవిత నరసమ్మ వసంత మంకు బాయ్ సరస్వతి పద్మావతి సుజాత తిరుమల చిలుకమ్మ సుమతి ఈశ్వర రమ ఇందుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనోత్సవాన్ని శాంతియుతంగా నిర్వహించినందుకు

### పోలీసులకు ఘన సన్మానం.

### ఎల్లారెడ్డిపేట పోలీసుల కృషి అమోఘం.



**ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలో వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు శ్రమించిన ఎల్లారెడ్డిపేట పోలీస్ అధికారులకు ఘన సన్మానం చేయడం జరిగింది. ఎల్లారెడ్డిపేట మండలంలో శాంతిభద్రతలు సమర్థవంతంగా నిర్వహించేందుకు కృషిచేసిన ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్, ఎస్సై రాహుల్ రెడ్డి, ఏ ఎస్ ఐ ఖాజా మజార్ హుస్సేన్లను స్థానిక వైద్యుడు తన సొంత ఖర్చుతో సోమవారం రోజున సన్మానించారు.

ఈ సందర్భంగా డాక్టర్ హైమద్ మాట్లాడుతూ పోలీసులు 24 గంటలు ప్రజల కోసం కష్టపడుతూ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి తోడుగా నిలుస్తున్నారని ఆయన పోలీస్ సేవలను కొనియాడారు. అదేవిధంగా ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్ గా పనిచేసి, ఏఎస్ఐ గా పదోన్నతి పొంది మళ్లీ ఎల్లారెడ్డిపేట పోలీస్స్టేషన్లో సేవలందిస్తున్న ఖాజా మజార్ హుస్సేన్ కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సన్మాన కార్యక్రమంలో సిఐ, ఎస్ఐలకు భగవద్గీతను, ఏ ఎస్ ఐ కి ఖురాన్ ను అందించి, పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలలో ముస్లిం సంఘం నాయకులు మాజీ జడ్పీ కో -ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ చాంద్ పాషా, సయ్యద్ లాల్ మహ్మద్, జహంగీర్, హైమద్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల- వేములవాడ- కరీంనగర్ ప్రధాన

## రహదారిపై జేఎన్టీయూ విద్యార్థుల రాస్తారోకో.







**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ అర్బన్ మండలంలోని అగ్రహారం జేఎన్టీయూ విద్యార్థులు సొంత క్యాంపస్ భవనాల సదుపాయాల కోసం రాస్తారోకో నిర్వహించారు. అగ్రహారంలో జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభమై నాలుగు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు శాశ్వత భవనం ఏర్పాటు చేయలేదని, తాత్కాలికంగా ఇచ్చిన భవనానికి కూడా తాళం వేసి తరగతులు నిలిపియడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలేజీ క్యాంపస్లో ల్యాబులు లేకపోవడంతో ప్రాక్టికల్స్ కోసం కొండగట్టు జయంతి కు వెళ్లాల్సి వస్తుందని, కేవలం ఎనిమిది గదుల్లో తరగతులు నడపడం వల్ల విద్యా ప్రమాణాలు దెబ్బతిన్నాయని తెలిపారు. హాస్టల్ నుండి రోజు రెండు కిలోమీటర్లు నడవాల్సి రావడం కూడా విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది అని తెలిపారు. తక్షణమే శాశ్వత క్యాంపస్ తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. జేఎన్టీయూ విద్యార్థుల రాస్తారోకోతో వేములవాడ- కరీంనగర్- సిరిసిల్ల ప్రధాన రహదారిపై భారీ ఎత్తున ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న వేములవాడ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విద్యార్థులను సముదాయించి, వాహనాలను క్రమబద్ధీకరించారు.

# 44 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్కు ఆటగాళ్ళ ఎన్నిక.






**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 సెప్టెంబర్ 2025** మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు నంబర్ 30 లో గల జయశంకర్ పార్కులో మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సహకారంతో సెప్టెంబర్ 13 మరియు 14 న జనగామ జిల్లా జాఫర్గడ్ మండలం కునూరు లో జరుగ బోయే 44 వ ఇంటర్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ మగపిల్లల మరియు ఆడపిల్లల టోర్నమెంట్లో సబ్ జూనియర్ ఆటగాళ్ళు ఆడడానికి గాను హైదరాబాద్ డిస్ట్రిక్ట్ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అధ్యక్షుడు టి మహేశ్వర్ రావు, ప్రధాన కార్యదర్శి మద్దిరెడ్డి శ్రీనివాస్ ప్రసాద్, కోశాధికారి గౌరీ శంకర్ మరియు స్థానిక ఏం బి బి ఏ ప్రధాన కార్యదర్శి వి శ్రీనివాస్, హరనాథ్ రెడ్డి, రమేశ్, రామిరెడ్డి, టీ శ్రీనివాస్ రావు, శాస్త్రి ల సమక్షంలో ప్రతిభ గల ఆటగాళ్ళ ఎన్నిక ప్రక్రియ చేయడం జరిగినదని ఏం బి బి ఏ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు తెలియపరచారు.

# ఖమ్మం జిల్లా ఉద్యోగ సంఘాలకు దక్కిన రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు




**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సొంత ఇంటి కలలను నిజం చేస్తూ రాజీవ్ స్వగృహ ఫ్లాట్స్ ప్రాజెక్టు విజయవంతంగా ఉద్యోగ సంఘాల హౌస్ బిల్డింగ్ సొసైటీకి దక్కింది తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ హౌస్ బిల్డింగ్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు ను బిడ్ దాఖలు చేసి దక్కించుకున్నారు ఈ ప్రాజెక్టును దక్కించుకోవడానికి ఖమ్మంలోని వ్యాపార వేత్తలు ముమ్మర ప్రయత్నాలు చేయడంతో తీవ్రమైన పోటీ ఏర్పడటంతో ఉద్యోగులు ఆందోళన గురయ్యారు కానీ వ్యాపారవేత్తలతో సామరస్యంగా చర్చలు జరిపి ఈ ప్రాజెక్టును దక్కించుకోవడంతో ఉద్యోగులు సంబరాలతో మునిగితేలారు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని, ఆనందోత్సాహాలతో ఈ విజయాన్ని జరుపుకున్నారు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు నాయకత్వంలో ఈ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలోని ఉద్యోగులకు గర్వపడేలా రూపొందుతోంది ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా వ్యాపారవేత్తలు సానుకూలంగా సహకరించినందుకు ఏలూరి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు కట్టా కిషోర్ డాక్టర్ విజయ్ కుమార్ టీఎన్జీవో జిల్లా సెక్రటరీ కొణిదెన శ్రీనివాస్ ట్రెజరర్ వెంకన్న రాష్ట్ర కార్యదర్శులు జైపాల్,బాలకృష్ణ, టీజీవో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ,వేలాద్రి ఎంపీడీవో సంఘ అధ్యక్షులు మల్లెల రవి, ఖమ్మం నగర అధ్యక్షులు ప్రభాకరాచారి టీఎన్జీవో కార్యవర్గం, టీజీవో ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు లలితకుమారి మృదుల ఆంజనేయులు సుధాకర్ రుక్మారావుతదితరులు పాల్గొన్నారు

## వేలం పాటలో లడ్డు కైవసం చేసుకున్న ఠాకూర్ దీపక్ సింగ్



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 సెప్టెంబర్ 2025**మణికొండ క్వాటర్స్ లోని దివ్యజ్యోతి యువజన సంగం ద్వారా నవరాత్రులు పూజలందుకున్న ఉండ్రాళ్ళ బొజ్జ గణపయ్యా లడ్డు వేలం పాట శనివారం అర్ధరాత్రి జరిగిన దరిమిలా 6 లక్షల 70 వేలకు కైవసం చేసుకున్న ఠాకూర్ దీపక్ సింగ్.

## గాంధీ భవన్ లో టీపీసీసీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం
## మంచిర్యాల జిల్లా డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 08 :** టీపీసీసీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు ఈ సమావేశంలో రాష్ట్ర ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్,ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షులు,ప్రధాన కార్యదర్శులు,డీసీసీ అధ్యక్షులు,టీపీసీసీ ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్ లు,కార్పోరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

# చూడ చక్కని మణికొండ సెక్రటేరియట్ శ్రీరామ్ నగర్ కాలనీ.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 7 సెప్టెంబర్ 2025**మణికొండ సెక్రటేరియట్ శ్రీరామ్ నగర్ కాలనీలోని పాదాచారులు, వాహన దారులు ఇంటి నుండి బయటకు వెళ్లి రావడానికి జంకుతున్నారని, తిరిగి ఇంటికి వచ్చే లోపు రహదారి పరిస్తితిని బట్టి శరీరంలోని ఎముకల స్థితి గతులు ఎలా ఉంటాయో అని బెంబేలు పడుతూ, నానా అవస్తలు పడుతున్నారని స్థానికులు వాపోయారు, కాలనీ చివరలో కూడా నీటి సరఫరా వ్యవస్త బాగుండాలనే సదుద్దేశంతో కొంత మేర స్థలాన్ని కేటాయించి అక్కడ నీటి ట్యాంక్ కట్టడం వరకు సబబుగా ఉన్నను, అధికారుల అశ్రద్ధ వలన నీటి ట్యాంక్లో నీటిని నింపి సరఫరా చేయకుండా ఖాళీగా పెట్టడంతో పరిసర ప్రాంతాలలో స్థానికులు చెత్త చెదారం వేయడం పరిపాటి కాగా, అట్టి ఖాళీ స్థలంలో చెత్తా చెదరంతో పాటు కార్లు పార్కింగ్ చేయడంతో మొదలుపెట్టి ప్రస్తుతం తడకలతో కుటీరం కట్టడం మున్ముందు అది కాస్త ఖబ్జాకు గురయ్యే ప్రమాదం ఎంతైనా ఉందని పరిష్కారంగా తడకలతో కట్టిన కుటీరంను తొలగించి చెత్త కుప్పలను తీసివేయాలని స్థానిక ప్రజలు తెలియ పరుస్తున్నారు, మణికొండలో దాదాపు అన్ని పుర వీధులు చెత్త కుప్పలతో ఉండడం సర్వసాధారణ విషయమని, సంబంధిత అధికారులెమో తమకు ఏమి పట్టనట్టు గమ్మున ఉండడం విచిత్రం కాగా స్థానిక ప్రజలు తమ బాధలను ఎవరికి చెప్పాలో తెలియడం లేదని వాపోతున్నారు, కావున సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రజల మేలుకోరి రహదారుల మరమ్మత్తులు చేపట్టండి అని, చెత్త కుప్పలను వెంట వెంటనే తరలించి పిల్లల వయోజనుల ఆరోగ్యాలు దెబ్బతినకుండా చూడవలసిన కనీస బాధ్యతలని సక్రమముగా నిర్వర్తించాలని స్థానికు ప్రజలు విన్న వించుకొంటున్నారు.




# లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలి

రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
శాశ్వతంగా నిలిచిపోయేలా బాలుర వసతి గృహం నిర్మించాలి
ఖమ్మం నియోజకవర్గ పరిధిలో పలు అభివృద్ధి పనులకు
శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**ఖమ్మం ప్రతినిధి సెప్టెంబర్ 08 (ప్రజాబలం)** ఖమ్మం లాభసాటి పంటలు సాగు చేస్తూ రైతులు అధిక ఆదాయం సంపాదించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు మంత్రివర్యులు సోమవారం ఖమ్మం నియోజకవర్గం పరిధిలో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి శంకుస్థాపన చేశారు రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం గ్రామంలో 3 కోట్ల రూపాయల చేపట్టిన వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహ నిర్మాణ పనులకు, 30 లక్షలతో నిర్మించనున్న పశు వైద్యశాల భవనం, ప్రహరీ గోడ నిర్మాణ పనులకు, ఖమ్మం నగర పాలక సంస్థ 9వ డివిజన్ పరిధిలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి నిధులు 66 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు, స్టార్మ్ వాటర్ డ్రెయిన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వి. వెంకటాయపాలెం పిఏసీఎస్ వద్ద ఏర్పాటుచేసిన సిఎస్ సి కేంద్రాన్ని మంత్రి ప్రారంభించారు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలి నీటిపారుదల శాఖతో రివ్యూ నిర్వహించి నష్టపోయిన గ్రామ ప్రజలకు ఇంటి స్థలాల పంపిణీకి అవకాశం పరిశీలించాలని అన్నారు. గతంలో ఎన్టీఆర్ హయాంలో ఖమ్మం లో పదిహేను ఎత్తిపోతల పథకాలు చేపట్టామని అన్నారు రైతులు వరి కాకుండా ఆయిల్ పామ్, వక్క, జాజి, జాజి పత్రి వంటి లాభదాయక పంటలు సాగు చేసి శాశ్వతంగా పేదరికం నుంచి బయటపడాలని మంత్రి సూచించారు. పిల్లలను బాగా చదివించాలని, విద్యతోనే అభివృద్ధి సాధ్యం అవుతుందని అన్నారు లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద ఉన్న ప్రాంతాలు ఆరుతడి పంటలు వేసుకోవాలని అధిక ఆదాయం సంపాదించాలని అన్నారు. ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు శాశ్వతంగా నిలిచిపోయేలా పూర్తి చేయాలని, ఎక్కడా నాణ్యత లోపం రావడానికి వీలు లేదని అన్నారు. 3 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ కార్పోరేట్ సంస్థలకు ధీటుగా వసతి గృహాన్ని నిర్మించి పిల్లలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు కార్యక్రమంలోఅదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ గ్రామాలలో ఉన్న ఇబ్బందులు సానుకూల దృక్పథంతో పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు రాష్ట్రంలో అత్యధికంగా విద్యా సంస్థలు ఉన్న జిల్లాలో మన ఖమ్మం 2వ స్థానంలో ఉందని అన్నారు. బీసీ హాస్టల్ నాణ్యతతో నిర్మాణం పూర్తి చేయాలని, ప్రాథమిక దశ నుంచి నిర్మాణం పూర్తయ్యేవరకు నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రస్తుతం 170 మంది విద్యార్థులు చదువుతున్నారని, రాబోయే విద్యా సంవత్సరంలో ఆ సంఖ్య 300కు చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేలా కృషి చేస్తామని అన్నారుఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిఆర్డీవో సన్యాసయ్య, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబ్ జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా పశుసంవర్ధక అధికారి డా. పురందర్ ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు రఘునాథపాలెం ఎంపిడివో అశోక్ కుమార్ తహసీల్దార్ శ్వేత ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు






# జోరుగా అక్రమ కలప వ్యాపారం

## జాడేలేని అటవీశాఖ అధికారులు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 08 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** అడవుల రక్షణకు ప్రభుత్వాలు పని చేస్తుంటే, అక్రమార్కులు మాత్రం ధనార్జనే ధ్యేయంగా, అక్రమ కల్ప వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు, అందోల్- జోగిపేట, మండల పరిధిలోని సంగుపేట్, పోతిరెడ్డిపల్లి, శివారులో అక్రమంగా కలప రవాణా జరుగుతున్న, సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని, ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు, ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు హరితహారంలో భాగంగా చెట్లు నాటుతుంటే, మరోపక్క కాసులకు అలవాటు పడ్డ అక్రమార్కులు చెట్లను నరికి అక్రమ కల్ప వ్యాపారం నిర్వహిస్తున్న, అటవీ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారుల పర్యవేక్షణ లేక, ఈ కలప వ్యాపారులకు సహకరిస్తున్నారని, ప్రజలు ఆరోపిస్తున్నారు, ఇప్పటికైనా దీనికి సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి, అక్రమ కలప వ్యాపారాన్ని అరికట్టి, చెట్లు నరకకుండా చర్యలు తీసుకోవాలని, ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.....

# రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## ప్రతి రైతును అన్ని విధాల ఆదుకుంటాం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 08 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా :** రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ పార్టీ పని చేస్తుందని, ఏ ఒక్క రైతు ఎలాంటి ఇబ్బందుల పాలు కాకుండా, అన్ని విధాల రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ ముందంజలో ఉంటుందని, కాంగ్రెస్ పార్టీ పుల్కల్ మండల అధ్యక్షుడు దుర్గారెడ్డి అన్నారు, గత 15 రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు, సింగూరు ఎడమ కాలువకు పలుచోట్ల గండీలు పడడంతో, రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా, సింగూర్ ఎడమ కాలువ ద్వారా విడిచిన నీటిని నిలిపివేయడం జరిగిందన్నారు, వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పలు గ్రామాలలో కాలువ తెగిపోయి గండ్లు పడ్డ వాటిని, ఆదివారం నాడు వాటికి మరమ్మతులు నిర్వహించామన్నారు, అంతేకాకుండా తమ మంత్రివర్యులైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహ, ఆదేశాల మేరకు, నేటి నుండి సింగూర్ ఎడమ కాలువ ద్వారా, పంటల సాగుకు నీటిని విడుదల చేయనున్నట్లు, ఆయన తెలిపారు, కావున ఏ ఒక్క రైతు అపోహలకు గురికాకుండా, తమ పంటలను సాగు చేసుకుని, అధిక లాభాలను పొందాలన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు....

# పట్లూర్, లో ఘనంగా వినాయక శోభయాత్ర






**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్8( ప్రజాబలం ) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో వినాయక నిమర్జనం మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది గ్రామ పెద్దలు యువకులు , మహిళలు అందరూ వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు కోలాటం భజనలు చక్రభజనలు మహిళల దాండియా ఆటలు నిర్వహించడం జరిగింది . అనంతరం వినాయక మండపాల దగ్గర గ్రామ పెద్దల సమక్షంలో ఆ యొక్క మంటపాల యువకుల ఆధ్వర్యంలో వినాయక లడ్డు ప్రసాదాన్ని వేలంపాట నిర్వహించడం జరిగింది పట్లూరు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరము పెద్ద ఎత్తున గ్రామ యువకులు లడ్డూలను కైవసం చేసుకోవడం జరిగింది ముఖ్యంగా శ్రీ హనుమాన్ మందిరం బాల వినాయక సేవా సమితి వారు నిర్వహించిన వేలంపాటలో 96 వేల రూపాయలతో పట్లూరు గ్రామస్తుడు ఒగ్గు చిన్న వెంకటేశం తీసుకోవడం జరిగింది అదేవిధంగా బస్టాండ్ వినాయక సేవ సమితి వారు నిర్వహించిన లడ్డు వేలం పాటలో 70 వేల రూపాయలకు గ్రామ యువకులు జుట్టు శ్రీశైలం వారి టీం తీసుకోవడం జరిగింది అలాగే కొండారెడ్డి దేవాలయం వారు నిర్వహించిన వేలంపాటలో 61వేల రూపాయలకు గ్రామ యువకులైన నక్క నవీన్ గౌడ్ పెద్దల సాయి తుమ్మలి నరసింహులు ముగ్గురు యువకులు కలిసి లడ్డును కైవసం చేసుకోవడం జరిగింది అట్లాగే బస్టాండ్ వినాయక సేవ సమితి బాల వినాయక వారి ఆధ్వర్యంలోనిర్వహించిన వేలం పాటలో 41000/- కాంగ్రెస్ నాయకులు చాట్ల రాకేష్ వెంకట ఖాజా కాలనిలో 32000/- వేలకు బుదారపు చందు, కనిగేరి విరేశం, కార్తీక్, హనుమాన్ దేవాలయము వారు నిర్వహించిన వేలంపాటలో 32 వేలకు కానాపురం శ్రావణకుమార్ తీసుకోవడం జరిగింది దుర్గామాత ఆలయం వద్ద గడ్డం జగదీశ 30 వేలకు గ్రీన్ యూత్ వారు నిర్వహించిన వేలంపాటలో 15,500 కు ర్దాస్ నవీన్ కుమార్ నగరేశ్వర దేవాలయం వారు నిర్వహించిన వేలంపాటలో బైనగారి సాయి తీసుకోవడం జరిగింది అంతకుముందు భీమ్సేన్ యూత్ వారు నిర్వహించిన వేలంపాటలో కాంగ్రెస్ యువ నాయకులు పృథ్వి రాజుగారు 68 వేలకు లడ్డును స్వీకరించారు ఈ సంవత్సరము శోభాయాత్ర ప్రజలను ఆకర్షించే విధంగా కన్నుల పండుగగా యువకులు మహిళలు నృత్యాలతో ప్రజలను ఆకర్షించారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ పట్లూరు గ్రామ మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ మాజీ ఎంపీటీసీ లైన స్వప్న సురేష్ మంజుల మహేష్ నపారి రాజు గారు ఉదారపు రవి టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్ల ముసలి అశోక్ నాయకులు ఒగ్గు శ్రీశైలం ఒగ్గు నర్సింలు డాక్టర్ రామకృష్ణ జోగిని గోపాల్ ఎకమామిడి గోపాల్ మల్లుగండ్ల మల్లేశం టిక్కు మల్లేశం జోగిని ప్రవీణ్ ఆకుల శంకర్ శేఖర్ స్వామి మల్లయ్య స్వామి సిరిపురం ప్రసాద్ తలారి రమేష్ అంతు పటేల్ ఎర్రగుళ్ల సుభాష్ లడ్డు యాదవ్ బోయ నర్సింలు పెద్దోళ్ల రాజు సిరిపురం అశోక్ కొండయ్య వాళ్ళ శ్రీనివాస్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని శోభాయాత్ర ముగించారు కార్యక్రమంలో గ్రామ ప్రజలు సంతోషంగా వినాయక శోభాయాత్ర లో పాల్గొనాలని మాజీ సర్పంచ్ దేవరదశి ఇందిరా అశోక్ తెలిపారు

# ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులు పెండింగ్ లేకుండా ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా కలెక్టర్ యం. మనుచౌదరి



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా సెప్టెంబర్ 8:** ప్రజాల సమస్యలతో సమర్పించిన అర్జీలపై అధికారులు సత్వరమే స్పందించి, వాటిని పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ మిక్కినినేని మను చౌదరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి జె. ఎల్ .బి. హరిప్రియలతో కలసి కలెక్టర్ ప్రజల వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలపై ప్రజలు అందజేసిన అర్జీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

ప్రజల వద్ద నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని , దరఖాస్తుల పై ఎండార్స్మెంట్ చేసి సంబంధిత శాఖల అధికారులకు సమర్పించారు.

ప్రజలకు ప్రజావాణి నిర్వహణపై నమ్మకం కల్పించే బాధ్యత అధికారులపై ఉందని ఆయన తెలిపారు. స్వీకరించిన అర్జీలకూ అధిక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న అర్జీలపై జాప్యం లేకుండా ప్రత్యేక దృష్టి సారించి, త్వరగా పరిష్కరించాలని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ లో వచ్చిన దరఖాస్తుల పై అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించి పెండింగ్ లేకుండా చూడాలని ఆయన సూచించారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడమే ప్రజావాణి యొక్క ముఖ్య ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.

ఈరోజు ప్రజావాణిలో 86 అర్జీలు వచ్చాయని, అందులో ఇందిరమ్మ ఇండ్లు, రెవెన్యూ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా, పౌరసరఫరాల శాఖ, ఇతర శాఖలకు సంబంధించి దరఖాస్తులు వచ్చాయని ఆయన పేర్కొన్నారు.

ఈ ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

# గండిపేట క్యాండ్యూట్ కాలువ నీరు వృథా





**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 8 సెప్టెంబర్ 2025**ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంజనీర్ సర్ విశ్వేశ్వర రావు పర్యవేక్షణలో ఉస్మాన్ సాగర్ గండిపేట రిజర్వాయర్ నుండి నీటి గురుత్వాకర్షణ సహజ శక్తి ద్వారా హెరిటేజ్ ఛానెల్ అనబడే నీటి కాలువ కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, షేక్పేట, మెహదీపట్నం గుండా ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్ వరకు త్రాగు నీరు వెళ్ళడానికి గాను కట్టిన క్యాండ్యూట్ కాలువ నేడు దీనావస్తలో ఉన్న విషయం పలుమార్లు జలమండలి అధికారులకు తెలియ పరచినను, ఈ విషయమై ప్రజా సౌకర్యార్థం తగిన చర్యలు తీసుకోవలిసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం వారి ప్రత్యేకతగా ఉన్నదని స్థానికులు వాపోయారు. ఇట్టి త్రాగు నీరు వృథాగా ఇరువై నాలుగు గంటలు ధారాలముగా ప్రవహిస్తున్న పరిస్థితి ప్రత్యేకముగా పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురు వీధి చైతన్య కాలేజీ నుండి పందేన్వాగు కాలువ వరకు గల పరిస్థితినీ స్థానిక ప్రజలతో పాటు స్థానిక భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, యువ విభాగపు అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, యువ నాయకుడు తిరుపతి తెలియ పరుస్తూ ఇట్టి విషయమై వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని తెలియపరచారు.

# ఇల్లందుఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మల్లి బాబు యాదవ్

## .ఎమ్మెల్యేకు కేక్ తినిపిస్తున్న మల్లి బాబు యాదవ్





**ఇల్లందు ప్రతినిధి సెప్టెంబర్ 8 (ప్రజాబలం)** ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మ దిన%శీ% ను పురస్కరించుకొని మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులుతో భారీ ఎత్తున ఇల్లందు క్యాంప్ ఆఫీస్ కి చేరుకొని ఎమ్మెల్యేకు, సతీమణి లక్ష్మి గారికి శాలువా కప్పి బొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని ఆనందోత్సాహాలతో పండుగలాగా సంబరం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ఎమ్మెల్యేగా రెండుసార్లు, జడ్పీ చైర్మన్ గా, వివాదరహితుడుగా, నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేసిన మా అన్న కనకయ్యకు తెలంగాణ ప్రజల ఆరాధ్య దేవత సమ్మక్క సారలమ్మ తల్లి ఆశీస్సులు ఎప్పటికీ ఉండాలని, ఇంకా ఉన్నత పదవులు అలంకరించాలని, ఎమ్మెల్యే గారు అందుబాటులో లేనప్పుడు సోదర భావంతో లక్ష్మి గారు మాకు అన్నదండలుగా ఉంటున్నారని, వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని, ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నట్లుగా మల్లి బాబు యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బానోతు నరసింహ నాయక్, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, సేలం పుల్లయ్య బాధావత్ నాగరాజు గుగులోతు రవి మేకల మల్లికార్జునరావు బొడ్డు లక్ష్మి నారాయణ, బట్టు రాము, సాయి, మేకల మల్లికార్జునరావు,బొడ్డు లక్ష్మి నారాయణ, బట్టు రాము, సాయి మరియు తదితరులు భారీ ఎత్తున పాల్గొన్నారు

# మర్పల్లి ఆల్ పార్టీలను ఆహ్వానించిన ఎంపిడిఓ



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 8( ప్రజాబలం) కడప జిల్లా:** మర్పల్లి/తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ గార్ల ఆదేశాల మేరకు మండల పరిషత్ కార్యాలయంలో రెండవ సాధారణ ఎన్నికలపై సమావేశము నిర్వహించడమైనది మర్పల్లి ఎంపీడీవో తెలిపారు ఇట్టి సమావేశంలో మండలంలోని పలు రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది ఇట్టి సమావేశంలో చర్చించిన అంశాలు తేదీ. 6/9/2024 నాడు మండల పరిషత్ కార్యాలయలో డిస్ప్లే చేసిన ఎంపీటీసీ మరియు జడ్పిటిసి ఎన్నికల ఓటర్ లిస్ట్ మరియు పోలింగ్ కేంద్రాల వివరాలను డిస్ప్లే చేయడం జరిగింది అందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈరోజు సాయంత్రం వరకు తెలుపాలని ఎంపీడీవో సూచించారు ఈ సమావేశంలో ఎంపీ ఓ శ్రీనివాస్ , కార్యాలయ పర్యవేక్షకులు కృష్ణారావు మండలంలోని పలు రాజకీయ పార్టీ అధ్యక్షులు పాల్గొనడం జరిగింది. మర్పల్లిఎంపీడీవో తెలిపారు

# ప్రజావాణి కి 68 దరఖాస్తులు

## ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర



**అదిలాబాద్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి:** సోమవారం ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ మండలాల నుంచి వచ్చిన అర్జీదారుల నుండి అర్జీలను ట్రైనీ కలెక్టర్ సలోని చాబ్ర, %తీసశీ% స్రవంతి స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయా శాఖలకు సంబంధించిన 68 దరఖాస్తులు వచ్చాయని, సంబధిత అధికారులకు ఇస్తూ తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఆయా శాఖలు జిల్లా అధికారులు, AO వర్ణ , రెవెన్యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**సెప్టెంబర్ 08, 2025-నిర్మల్ప్రజాబలం ప్రతినిధి::-** నిర్మల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తి శ్రద్ధల మధ్య శాంతియుతంగా ముగిశాయి. నిన్న రాత్రి వరకు సాగిన వినాయక నిమజ్జన కార్యక్రమం ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా విజయవంతంగా పూర్తయిందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. నిమజ్జనం ఉత్సవాల ముగిసిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిమజ్జన ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తుగా తీసుకున్న చర్యల వలన ఎక్కడా లోటుపాట్లు లేకుండా కార్యక్రమం పూర్తయింది తెలిపారు. నిమజ్జన ఘాట్ల వద్ద భద్రతా చర్యలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు, మొబైల్ టాయిలెట్లు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. పోలీసు, మున్సిపల్, రెవెన్యూ, రోడ్స్ అండ్ బిల్డింగ్స్, అగ్నిమాపక, ఆరోగ్య, ట్రాన్స్‌పోర్ట్ వంటి విభాగాలతో పాటు స్వచ్ఛంద సేవా సంస్థలు, గణేష్ ఉత్సవ కమిటీలు సమిష్టిగా పనిచేయడం వల్లే ఈ సాంప్రదాయ కార్యక్రమం విజయవంతమైందని కలెక్టర్ అభినందించారు. వినాయక సాగర్‌లో నిమజ్జనానంతరం పారిశుద్ధ్య చర్యలను వేగంగా చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు, పోలీసు సిబ్బంది, గణేష్ కమిటీలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మీడియా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతూ, సమాజంలో ఐక్యత, సోదరభావం మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

# శాతరాజు పల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన సంఘ స్వామి యాదవ్.

## ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి మార్గదర్శకులు. హెచ్ఎం శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి మార్గదర్శకులు అని వేములవాడ మున్సిపల్ పరిధిలోని శాత్రాచుపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలగందుల శ్రీనివాస్ అన్నారు. విద్యార్థులను ఉపాధ్యాయులు బోధించే పాఠశాలతో పాటు వారు చెప్పే మంచి విషయాలను విని, విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని, మన పాఠశాలకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, మన ఊరికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మొదటి వార్డు తాజా మాజీ కౌన్సిలర్ సంఘ హనుమవ్వ కుమారుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్ పాల్గొని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. గ్రామ యువకులు, నాయకులు, హనుమాజీపేట గ్రామానికి చెందిన చిలక ప్రభాకర్ పాల్గొని ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థంభంపల్లి తిరుపతి, శ్రీనివాస్, అంజయ్య, లింగంపల్లి కిరణ్, డాక్టర్ బాబు, మహేష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులంతా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.






**సెప్టెంబర్ 08, 2025-నిర్మల్ప్రజాబలం ప్రతినిధి::-** విద్యార్థులంతా కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నతంగా ఎదగాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

సోమవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా జుమ్మేరాత్ పేట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్సిసి విద్యార్థులు అధికారులకు స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం సందర్భంగా సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి వారోత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. విద్య వల్ల మనిషి ప్రయోజకుడిగా మారుతాడని వివరించారు. విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణ, పట్టుదల, అంకితభావం, స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకొని ఉన్నత స్థానంలో స్థిరపడాలని తెలిపారు. పలు నీతి కథల ద్వారా విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపారు. అనంతరం వారోత్సవ కార్యక్రమాలలో నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అదనపు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేసి, బహుమతులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో డీఈవో డి. భోజన్న, డిఆర్డిఓ విజయలక్ష్మి, మెప్మా పీడీ సుభాష్, ఎంఈఓ నాగేశ్వర్ రావు, విద్యాశాఖ అధికారులు పరమేశ్వర్, ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



**సెప్టెంబర్ 08, 2025-నిర్మల్ప్రజాబలం ప్రతినిధి::-** ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆమె స్వయంగా స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ప్రతి దరఖాస్తును పరిశీలించి తక్షణమే స్పందించాలని అధికారులకు ఆదేశించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు.

ప్రజావాణి అనంతరం కలెక్టర్ వివిధ అంశాలపై అధికారులతో సమీక్షిస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని ఆదేశించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని అన్నారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పటికే జిల్లాలో 98 శాతం మొక్కలు నాటినట్లు చెప్పారు. మండల ప్రత్యేక అధికారులు ఎప్పటికప్పుడు ప్రభుత్వ విద్యాసంస్థల్ని సందర్శించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జన ప్రక్రియ ప్రశాంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకున్న అధికారులందరినీ ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఈనెల 10వ తేదీన జిల్లా ఇన్ చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు పర్యటన ఉందని, అధికారులంతా తమ తమ శాఖలకు సంబంధించిన నివేదికలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవో రత్న కళ్యాణి, జెడ్పీ సీఈవో గోవింద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం బీసీ కులగణన చేపట్టి తెలంగాణ ప్రజా ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచింది.. డా. సత్యం శ్రీరంగం

## చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని అదే కామారెడ్డి వేదికగా సెప్టెంబర్ 15న విజయోత్సవ నిర్వహిస్తున్నాం..



**కూకట్పల్లి (ప్రజాబలం) సెప్టెంబర్ 08:**గాంధీభవన్ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టిపిసిసి విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్నకాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క, రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఎమ్మెల్యేలు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిసి డిక్లరేషన్ లోని అంశాలను ప్రభుత్వ అమలు చేస్తుండడం, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఏడాది కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 15న కామారెడ్డిలో టిపిసిసి ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభ ఏర్పాట్లు జన సమీకరణ పై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించిన మేరకు బీసీలకు 42% రిజర్వేషన్ల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. రిజర్వేషన్ల అమలుపై అసెంబ్లీలో బిల్లు రూపొందించి పంపించినప్పటికీ.. ఆ బిల్లును ఆమోదించకుండా బిజెపి అడ్డుకోవాలని చూస్తుందన్నారు. వారి కపట నీతిని ప్రజల ముందు ఎండగడుతామన్నారు. అనంతరం ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ పీసీసీ బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం విజయవంతంగా పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. వారి నాయకత్వంలో తెలంగాణ కాంగ్రెస్ బలంగా ముందుకు సాగుతుందనే నమ్మకం ఉంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్ లు, పీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అధికార ప్రతినిధులు, ఉమ్మడి జిల్లాల ఇన్చార్జులు, అనుబంధ సంఘాల చైర్మన్లు, డిసిసి అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449 Email;prajaabalamnews@gmail.com